
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 256 | ది. 18-12-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘన స్వాగతం.... ఘన వీడ్కోలు



**గన్నవరం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా మంగళగిరి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం 11.20 నిమిషాలకు ఢిల్లీ నుండి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘన స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణదల పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిజిపి సిహెచ్. ద్వారక తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్రా బెటాలియన్ ఎన్ సిసి లెఫ్టినెంట్ కన్నల్ జే. మహేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉన్నారు.

అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ కు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు ....**



గుంటూరు జిల్లా, మంగళగిరి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొని మంగళవారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ హకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయం వద్ద అధికారులు వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ, ఐసిడిఎస్ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిజిపి సిహెచ్. ద్వారక తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్రా బెటాలియన్ ఎన్ సిసి లెఫ్టినెంట్ కన్నల్ జే. మహేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉన్నారు.

## యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించాలి: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము





**మంగళగిరి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలందించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ముర్ముకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా పలువురు స్వాగతం పలికారు. అనంతరం ఎయిమ్స్‌కు చేరుకున్న రాష్ట్రపతి.. మొదటి బ్యాచ్‌గా వైద్య విద్య పూర్తి చేసుకున్న 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. "వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు మానవత్వంతో సేవ చేసే దారిని ఎంచుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి.. వారి ఆరోగ్యం మెరుగుపరిచే అమూల్యమైన అవకాశం మీకు వస్తుంది. మీలాంటి యువ వైద్యులు.. గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకించి మీలాంటి యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలి. ఈ దశలో మీరు చిత్తశుద్ధితో పనిచేసి.. దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నా" అని రాష్ట్రపతి అన్నారు.

**ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం: చంద్రబాబు..** మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక సేలందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ దేశంలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ కోసం మరో 10 ఎకరాల స్థలం కేటాయిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, సత్యకుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర సాయంతో ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌కు పునాది

**ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు**

- మౌలిక వసతులతో 2019లోనే సేవలు తెచ్చాం
- రూ.10కే అందరికీ నాణ్యమైన వైద్యం
- టెక్నాలజీ సాయంతో వైద్యరంగంలో విప్లవం
- ఎయిమ్స్ కు మరో 10 ఎకరాల భూమి కేటాయిస్తాం






**అమరావతి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్‌టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి.. ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు.

**రాష్ట్రపతి ముర్ము అందరికీ స్ఫూర్తి :** ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని.. దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం :** మంగళగిరి ఎయిమ్స్‌కు దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్టుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. 9 ఏళ్లలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు.

**కేంద్రం ఎంతో అండగా ఉంది :** ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఎయిమ్స్ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవడానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్‌తో కలిసి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

## హాస్టళ్లలోకి బయట ఆహారం రానివ్వొద్దు - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- రాంపురం గురుకుల పాఠశాల విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా
- డిశ్చార్జి చేసినా హాస్టల్ లో వైద్య సిబ్బంది పర్యవేక్షణలోనే ఉంచాలని మంత్రి ఆదేశం

**అమరావతి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లోకి బయట ఆహారాన్ని తీసుకురానివ్వొద్దని బీసీ సంక్షేమ శాఖాధికారుల, హాస్టల్ సిబ్బందిని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన 13 మంది బాలికలు స్వల్ప అసస్థతకు గురయ్యారు. రాంపురం ప్రాథమిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందజేసిన అనంతరం మంగళవారం ఉదయం వారిని డిశ్చార్జి చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సవిత...విద్యార్థినులతోనూ, వైద్యులతోనూ, గురుకుల సిబ్బందితోనూ ఫోన్లో మాట్లాడారు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రితో వైద్యులు తెలిపారు. విద్యార్థినులంతా కోలుకున్నారని, వారిని డిశ్చార్జి చేశామని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం హాస్టల్ లోనే విద్యార్థినులు విశ్రాంతి తీసుకుంటున్నట్లు గురుకుల సిబ్బంది తెలిపారు. బాలికలను డిశ్చార్జి చేసినా హాస్టల్ లోనే వైద్యుల పర్యవేక్షలోనే ఉంచాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. గురుకుల పాఠశాలల మిగిలిన విద్యార్థినుల పరిస్థితిపైనా మంత్రి ఆరా తీశారు. వారంతా బాగున్నారని, ఆదివారం కావడంతో, హాస్టల్ చుట్టు పక్కల ఉన్న షాపుల నుంచి కూడా ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థినులు తిన్నారని తెలిపారు. అటువంటి వారే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. దీనిపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం చేశారు. హాస్టల్ లోకి బయట ఆహారం తీసుకురానివ్వొదని ఆదేశించారు. విద్యార్థినులను ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ నుంచి బయటకు వెళ్లనీయొద్దని మంత్రి సవిత ఆదేశించారు.

## నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం...

- ఉత్తరాంధ్రకు అతి భారీ వర్ష సూచన

**అమరావతి, డిసెంబర్ 17 (వార్తాప్రభ)** నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా విస్తరించి ఉందని తెలిపింది. ఈ అల్పపీడనం రాగల 48 గంటల్లో మరింత బలపడుతుందని, పశ్చిమ వాయవ్య దిశగా తమిళనాడు తీరం వైపు పయనించే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలోని కొన్ని జిల్లాల్లో రేపు (డిసెంబరు 18) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని... శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ పేర్కొంది.

## వక్ఫ్ బోర్డు చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అబ్దుల్ అజీజ్

- దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు చెప్పారు
- బోర్డ్ స్తంభించడం వల్ల అనేక రోజుల నుంచి నిర్ణయాలు తీసుకోలేకపోయారు.
- కూటమి ప్రభుత్వంలో నూతన బోర్డుతో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నాం.
- షేక్. అబ్దుల్ అజీజ్, ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు.



**విజయవాడ, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎన్నిక కోసం బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి బోర్డ్ సభ్యుల లో ఒకరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియ నిర్వహణ అధ్యక్షత వహించి, ఎన్నికల ప్రక్రియ ను నిర్వహించగా సభ్యులలో ఒకరైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

**అబ్దుల్ అజీజ్ కామెంట్స్:-** వక్ఫ్ బోర్డును పునర్నిర్మించిన చంద్రబాబుపై ఆరోపణలు చేశారు. దేవుడు ఆస్తులు కాపాడే బోర్డుకు చంద్రబాబు జీవం పోశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటమే కాదు ఆదాయం సృష్టించి సమాజానికి ఉపయోగపడేలా చేయాలి. వక్ఫ్ ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, బోర్డ్ పైన ఉంది. దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు చెప్పారు. బోర్డు స్తంభించడం వల్ల అనేక రోజుల నుంచి నిర్ణయాలు తీసుకోలేకపోయారు. కూటమి ప్రభుత్వంలో నూతన బోర్డుతో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నాం. వక్ బోర్డులో 60 వేల ఎకరాల భూమికి గాను 32 వేల ఎకరాలు అంటే 50 శాతం కన్నా ఎక్కువ కబ్జాకు గురైంది. ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో పవిత్రమైన ఆలోచనలు చేసి అనేక సంస్కరణలు తీసుకునివస్తామన్నారు.

## మార్చిలోపు అన్ని పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసులు

- భారత్ నెట్-2 ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం
- డిజిటల్ భారత్ నిధి అధికారులకు తెలిపిన ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్




**విజయవాడ, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మార్చి నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సేవల సదుపాయం కల్పిస్తామని భారత్ డిజిటల్ నిధి అధికారులకు ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో డిజిటల్ భారత్ నిధి నిధులతో చేపడుతున్న భారత్‌నెట్-2 ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి మంగళవారం విజయవాడలోని బీఎస్ ఎన్ ఎల్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారత్ నెట్ ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి వివరించారు. 2025 మార్చి నెలాఖరులోపు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసుల సదుపాయం కల్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఈ మేరకు పనులు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. భారత్ నెట్ పథకంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని 15వేల మందికి ఫైబర్ నెట్ ద్వారా బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పించామన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోపు మరరో 11,254 పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పిస్తామని తెలిపారు. భారత్‌నెట్-2 పథకం కింద అన్ని పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. డిజిటల్ పంచాయతీల దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు.

**భారత్ నెట్ అమలు భేష్..** ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు పనులు అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. డిజిటల్ భారత్ నిధి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ వర్షనే మాట్లాడుతూ ఏపీలో భారత్‌నెట్-2 ప్రాజెక్టు పనులు బాగా జరుగుతున్నాయన్నారు. నిర్దిష్ట లక్ష్యామేరకు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని, దానికి అవసరమైన సహకారం తాము అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డిజిటల్ భారత్ నిధి డైరెక్టర్ హరికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు... అండగా నిలుస్తా....!

- రాష్ట్రం నలుమూలల నుంచి వినతుల వెల్లువ
- 52వరోజు ప్రజాదర్బార్ కు బారులు తీరిన బాధితులు




**అమరావతి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** భూ సమస్యలతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, పథకాలు ఇప్పించాలని మరికొందరు... సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజలకు ఆశాకిరణంలా కన్పిస్తున్నారు మంత్రి నారా లోకేష్. రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న బాధిత ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారు యువనేత లోకేష్. ఉండవల్లి నివాసంలో 52వరోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కు వినతులు వెల్లువెత్తాయి. రాష్ట్రం నలుమూలల నుంచి భారీఎత్తున తరలివచ్చిన బాధిత ప్రజలకు మీకు అండగా ఉంటానంటూ లోకేష్ స్వాంతన కల్పిస్తున్నారు. మంత్రి లోకేష్ ను కలుస్తున్న వారిలో భూ బాధితులే అధికంగా ఉంటుండటంతో రెవిన్యూ, పోలీసు అధికారులు సమన్వయంగా సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధితులు మళ్లీమళ్లీ తనను కలవకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని లోకేష్ సూచించారు. నర్సరావుపేట సమీపంలో ప్రతిపాదించిన జాతీయ రహదారి ఎలైన్ మెంట్ మార్పుచేయాలంటూ ప్రభావిత ప్రజలు ఎమ్మెల్యే అరవిందబాబుతో కలసివచ్చి లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు.

**మంత్రి లోకేష్ దృష్టికి వచ్చిన వినతులు..** చీరాల ఓడరేవు నుంచి నకరికల్లు వరకు 167ఎ 4లైన్ల జాతీయ రహదారిని ఎన్ హెచ్ఎఐ అధికారులు 2022లో ప్రతిపాదించారు. ఇందులో అంతర్భాగంగా ఉన్న నర్సరావుపేట బైపాస్ నిర్మాణానికి 3 ఆప్షన్లు ఇచ్చారు. ఇందులో నర్సరావుపేట దక్షిణం వైపు బైపాస్ కు ప్రతిపాదించిన ఆప్షన్ -3 వల్ల 5 గ్రామాల ప్రజలు పెద్దఎత్తున రైతులు నష్టపోవాల్సి వస్తుంది. రైతులకు తక్కువ నష్టం కలిగించే ఆప్షన్ -2ను అమలు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే అరవిందబాబు నేతృత్వంలో మంత్రి లోకేష్ ను కలిసి విన్నవించారు. కరోనా సమయంలో తన బిడ్డ వైద్యం కుదువపెట్టిన బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా మేనమామ వేధిస్తున్నారని జగ్గయ్యపేట నియోజకవర్గం తోటచర్లకు చెందిన గుమ్మడివెల్లి పద్మావతి ఆవేదన వ్యక్తం చేసింది. కరోనా సమయంలో నా బిడ్డ వైద్యం కోసం 120 గ్రాముల బంగారాన్ని కుదువపెట్టి మేనమామ వెంకటేశ్వరరావు వద్ద రూ.3లక్షలు అప్పు తెచ్చాం. వైద్యం చేయించినా మా బిడ్డ బతకలేదు. 2019 ఎన్నికల సమయంలో మా రెండో బిడ్డ యాక్సిడెంట్ లో చనిపోయాడు. ఇద్దరు బిడ్డలను పోగొట్టుకొని కడుపుకోతతో ఉన్న మేము అప్పుగా తీసుకున్న రూ.3లక్షలు ఇస్తామని చెబుతున్నా బంగారం ఇవ్వడం లేదు. దీనిపై డిఎస్పీ నుంచి ఎస్ఐ వరకు పలుమార్లు కలిసినా న్యాయం జరగలేదు. తమ కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా పద్మావతి కన్నీళ్ల పర్యంతమైంది. పుట్టుకతో తీవ్ర అనారోగ్యంతో జన్మించిన తమ బిడ్డకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బద్వేలుకు చెందిన ఎల్.కొండమ్మ విన్నవించింది. ఒళ్లంతా పొక్కులతో కొలేడన్ బేబిగా జన్మించిన తమ బిడ్డకు తమిళనాడులోని కంచి కామకోటి హాస్పటల్ లో రూ.15లక్షలు ఖర్చుచేసినా ప్రయోజనం లేదు. కలెక్టర్ కు రెండుసార్లు విన్నవిస్తే కడప రిమ్స్ కు రాశారు. అక్కడ కూడా సరైన మందులు ఇవ్వడం లేదు. ప్రైవేటుకు కొనుగోలు చేస్తే ప్రతినెలా 10వేలు ఖర్చవుతోంది. రెక్కాడితే గానీ డొక్కాడని తమను పెన్షన్, ఆర్థికసాయం అందించి ఆదుకోండి. ఏడాది క్రితం జరిగిన యాక్సిడెంట్ లో కోమాలోకి వెళ్లిన తమ బిడ్డకు ఆర్థిక సాయం అందించాలని మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం పల్లవోలుకు చెందిన మింగాల అశోక్ తండ్రి శ్రీనివాసులు విజ్ఞప్తిచేశారు. యాక్సిడెంట్ తర్వాత కోమాలోకి వెళ్లిన బిడ్డ వైద్యానికి రూ.18లక్షలు ఖర్చయినా ప్రయోజనం లేదు. ఇప్పటికీ వీల్ చైర్ కే పరిమితమయ్యాడు. లారీకి కుటుంబాన్ని పోషించే తాను కూడా పక్షవాతానికి గురయ్యాను. బతుకు బండి లాగడం భారంగా మారింది. ఆదుకోవాలని విన్నవించారు. వైసిపి నేతల అండతో ఓ వ్యక్తి విశాఖలోని తమ స్థలాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని తెనాలి నియోజకవర్గం మోపర్రుకు చెందిన కృష్ణప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.

# పాల ఉత్పత్తి దారుల అభ్యున్నతి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాం

● మలప రాజు గూడెంలో చైర్మన్ చలసాని



**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మలపరాజుగూడెం రామవరపుమోడి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘాలను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించి పాల ఉత్పత్తి దారుల సమస్యలు అడిగి తెలుసుకొని పాల ఉత్పత్తి దారులకు మేలైన యాజమాన్య పద్ధతులు మెరుగైన పశుపోషణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనే యులు గారు మాట్లాడుతూ మన గ్రామాలు మన రైతులు మన పాలు మన సంస్థ మన వినియోగదారులు అనే నినాదంతో మన పాడి రైతుల లాభాలు కోసం రైతుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వడానికి పాల ధరను బోనసు ను పెంచడం జరిగినది. పాల ధర బోనస్ తో కలుపుకుని కేజీ ఫ్యాట్ నకు 902 రూపాయలు ధర ఇవ్వటం జరుగుతుంది. ప్రకృతి విపత్తు వలన కలిగిన ఆర్థిక నష్టములలో కూడా పాల ధరను పెంచడం తోపాటు వెల కట్టలేని పశు ఆరోగ్యం కోసం పశు వైద్య శిబిరాలు తో పాటు పశువులకు ఇన్సూరెన్స్ పాడి రైతులకు ఏ సి టీ ఇన్సూరెన్స్ కళ్యాణమస్తు క్షీర బంధు ప్రతిభ వంటి పథకాల తో పాటు పాడి రైతుల కోసం ఆరోగ్య వైద్య శిబిరాలు మంచి నాణ్యమైన బ్రీడెడ్ సెమెన్ నాణ్యమైన పశుదాణా జలగ మందులు మినరల్ మిక్చర్ సూపర్ నేపియర్ గడ్డి కణుపులను రైతుల గడప వద్దకు ఇస్తూ పాడి పశువుల ఆరోగ్యమే పాడి రైతుల అభివృద్ధిగా భావించి ఈ సర్వీసులను ఇవ్వడం జరుగుతుంది. పాడి పశువులలో వచ్చే తిరగ పొల్లుట సమస్యను తగ్గించడం పాడి పశువుల్లో న్యూట్రిషన్ డెఫిషియన్సీ తగ్గించడం పాడి పరిశ్రమ మీద పాడి రైతులలో అవగాహన కల్పించడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు పెడన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకట నగేష్ గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షులు పుప్పాల శ్రీ రామమూర్తి గూడవల్లి శ్రీనివాసరావు సూపర్ వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్ వేతన కార్యదర్శులు ధనుంజయుడు ఆది శేషులు పాలక వర్గ సభ్యులు మరియు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

● ఉచితంగా క్యాన్సర్ ,నేత్ర, దంత వైద్య పరీక్షలు






**ప్రత్తిపాడు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ,ఏఐసీసీ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చింతలూరులో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ఏఐసీసీ ప్రెసిడెంట్ రిక్కీగూటం, డాక్టర్ సుధానంద గైనికాలజిస్టులు పేర్కొన్నారు.మంగళ వారం ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామంలో గల సిహెచ్.అబ్రహాం సామ్యూల్ అమేజింగ్ గ్రేస్ అసోసియే షన్ చింతలూరు ఆవరణలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు మహిళలకు డాక్టర్ సుధా నంద,డాక్టర్ భావన ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా సిరి డెంటల్ క్లినిక్ దృష్టి కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో దంతా,కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయి రామచంద్ర , మహాత్మా గాంధీ డాక్టర్లు,సిబ్బంది,పి.శ్రీను బాబు,క్యాంపు కో-ఆర్డినేటర్ స్వాతి, డాక్టర్.జాన్సీ అనూష అరుణ, సిహెచ్.అబ్రహం శామ్యూల్ , సిహెచ్.ఆంద్రూస్ , జి. ప్రేమానందం . జోయల్ రాజు గ్రామ పెద్దలు తాడి నాగేశ్వర రావు,జంకల తాతా రావు,దేశిరెడ్డి పాపా రావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న రహదారి



**రౌతులపూడి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం బంగారయ్య పేట రహదారి చెరువును తలపిస్తుంది.రహదారులు గోతులమ యంగా మారి చెరువులను తలపిస్తున్నా పట్టించుకునే నాధుడు లేడని ప్రయాణి కులు వాపోతున్నారు.రహదారి కెపాసిటీ మించి క్వారీ లారీలు అధిక బరువు వాహనాలు తిరుగుతున్నాయి. దీంతో రహదారి మరీ అధ్వాన్నంగా తయారైంది.ఈ రహదారి లో కోటనందూరు మీదుగా తుని, ఏజెన్సీ ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతూ నానా అవస్థలు పడుతున్నారు. ప్రశ్నించుకుంటూ ప్రాణం గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రయాణీకుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని భారీ వాహనాలు నిలుపుదల చేసి ఈ రహదారులు మరామత్తులు చేయాలని కోరుతున్నారు.

# గూడూరు డీసీ చైర్మన్ గా పోతన స్వామి నాయుడు



**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** గూడూరు నీటి సంఘం అధ్యక్షుని గా పోతన స్వామినాయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయంలో నీటి సంఘాలు కూడా ఏర్పాటు చేయకుండా కేటాయించిన నిధులు ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేసిందని ఫలితంగా ప్రతి గ్రామంలో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఐదేళ్లలో నిర్వీర్యమైన ఇరిగేషన్ వ్యవస్థకు పునరుత్తేజం కలిగించేందుకు సాగునీటి సంఘాల ప్రతినిధుల గణనీయమైన పాత్ర పోషించాల్సిన బహుత్తర బాధ్యతను అంకిత భావంతో నిర్వహిస్తామన్నారు సాగునీటి సంఘ అధ్యక్షుడుగా రైతు సేవకుడిగా తమ బాధ్యతలు నిర్వహిస్తానని కూటమి ప్రభుత్వం బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇస్తున్న సూచనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

# ఈ నెల 18 నుంచి 23 వరకు డిపార్ట్మెంట్ పరీక్షలు - జేసీ రాహుల్ మీనా





**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో జేసీ రాహుల్ మీనా.. రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యం,విద్యుత్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఏపీపీఎస్సీ డిపార్ట్మెంటల్ పరీక్షల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 23 వరకు ఏపీపీఎస్సీ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పరీక్షలకు సంబంధించి రెండు పరీక్షా కేంద్రాలు కాకినాడ పట్టణం ఎస్. అచ్చుతాపురం రైల్వే ట్రాక్ దగ్గర ఉన్న ఆయాన్ డిజిటల్, కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెం వద్దనున్న సాఫ్ట్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జేసీ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3:00 గంటల నుంచి ఐదు గంటల వరకు రెండు పూటలా డిస్క్రిప్ట్, బహుళైచ్ఛిక పద్ధతుల్లో పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 నిమిషాల నుంచి 9:30 నిమిషాల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. పరీక్ష రాసి అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావాలని జేసీ తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సిబ్బంది అప్రమత్త వ్యవహరించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి కె.సురేష్, ఏఎస్ఓ, వైవీఎస్ నారాయణ,కాకినాడ ఆర్డీవో కార్యాలయం ఏవో ఠాగూర్,కాకినాడ అర్బన్ తహశీల్దారు జితేంద్ర,కాకినాడ రూరల్ తహసీల్దారు ఎస్ఎల్ఎన్ కుమారి, వైద్య ఆరోగ్య, పోలీసు ,విద్యుత్ శాఖల అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

# పెడన పట్టణ స్థాయి కిషోర వికాసం అవగాహన సదస్సు




**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ ) ఆధ్వర్య ంలో మంగళవారం నాడు పట్టణస్థాయి కిశోర వికాసం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన ఈ సదస్సులో సిడిపిఓ సముద్ర వేణి మాట్లాడుతూ మహిళాభ్యుదయమే సమాజానికి దిక్సూచి అన్నారు. బాలిక విద్య వల్ల కుటుంబము అభివృద్ధి చెందటమే కాకుండా సమాజ ఉన్నతి కూడా జరుగుతుందన్నారు.బాలికల అక్రమ రవాణా అరికట్టడంతో పాటు బాల్య వివాహాలను కూడా అదుపు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇంకా సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు విషయాలు పై అవగాహన కల్పించారు. పట్టణంలోని తొమ్మిది సచివాలయాల నుంచి అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎమ్మెస్కేలు ఆశ వర్కర్లు తో పాటు ఎంపీడీవో జయరాం మెప్మా సీఈవో నాగమ్మ ఐసిడిఎస్ అర్బన్ మండల సూపర్వైజర్లు కల్పవల్లి శ్రావణ కుమారి ఎన్జీవో కుర్షిద్ బేగం సుభాషిణి పాల్గొన్నారు.

# 48 గంటలలో బెల్ట్ షాపులు తొలగించాలి

● ఆయన మాటే శాసనం ● తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి



**విసన్నపేట,డిసెంబర్ 17 (వార్తా ప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో పాదచారులకు వాహనదా రులకు విద్యార్థులకు వృద్ధులకు గర్భిణీలకు రోడ్డుకు దగ్గరలో ఉన్న బెల్టుషాపుల వలన ఇబ్బందులకు గురవుతున్నారని 48 గంటలలో వాటిని తొలగించాలని తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. తిరువూరు తో పాటు నియోజకవర్గంలో విస్సన్నపేట గంపలగూడెం ఏ కొండూరు మండలాలకు కూడా ఈ షరతులు వర్తిస్తాయని అని సర్వత్రా అనుకుంటున్నారు.

# కమలాపురం డిసి చైర్మన్ గా నల్లమోతు చంద్రమోహన్



**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పెడన కమలాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ )చైర్మన్ గా నల్లమోతు చంద్రమోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షు లుగా చోడవరం నీటి వినియోగదా రుల సంఘం అధ్యక్షుడు గూడవల్లి భద్రాచలం ఎన్నికయ్యారు. కమలా పురం డిసి సభ్యులు చెన్నంశెట్టి సోము బాబు ఆత్మూరి వెంకటేశ్వరరావు యర్రం శెట్టి చంద్రశేఖర్ సుదా బత్తుల సుధాకర్ పోసిన పాండురంగారావు పుప్పాల శ్రీధర్ లు చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ జనసేన పార్టీ అధ్యక్షులు ఉసా వెంకయ్య జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ తిరుమల శెట్టి చంద్రమౌళి గాజుల వేణు తెలుగు యువత అధ్యక్షులు కట్టా సతీష్ పంద్రాజు హరిబాబు పంద్రాజు లక్ష్మణ యర్రంశెట్టి దేవేంద్ర ప్రసాద్ సింగంశెట్టి నారయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించినందుకు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ లకు ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు రఘురాం కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి రమేష్ పెడన తాహసిల్దార్ కోనప రెడ్డి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 53 బార్లకు నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సంవత్సర కాలపరిమితితో రాష్ట్రవ్యాప్తంగా 53 బార్ల లైసెన్స్ ల కొరకు వేలము ద్వారా మంజూరు చేయనున్నట్లు మద్యనిషేధ మరియు అబ్కారీ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. =ఒక సంవత్సర కాల పరిమితితో గల బార్ల లైసెన్స్ లను అనగా 01.12.2024 నుండి 31.08.2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 53 బార్లకు వేలము నిర్వహిస్తున్నామని ఆసక్తి గల ఔత్సాహికులు ఈ వేలంలో పాల్గొనాలని కోరారు. లైసెన్స్ ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు బిడ్ అమౌంట్ ను చెల్లించడంలో ఎవరైతే విఫలమయ్యారో వారి బార్లను వేలం ద్వారా ఔత్సాహికులకు ఇవ్వనున్నామన్నారు. బార్ల కేటాయింపు పూర్తిగా ఈ వేలం మరియు ఆన్ లైన్ లాటరీ పద్ధతిలో జరుగుతుందన్నారు. బార్ల లైసెన్స్ ల కొరకు అభ్యర్థులు 16-12-2024 వ తేదీ నుండి వారి పేర్లను నమోదు మరియు రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని కోరారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 22-12-2024 తో ముగుస్తుందన్నారు. 50వేల జనాభా వరకు రూ. 5లక్షలు, 50వేల పైన 5 లక్షల లోపు జనాభా వరకు రూ. 7.5 లక్షలు, 5లక్షల జనాభా పైన ఉన్న నగరాలకు రూ. 10లక్షలు దరఖాస్తు రుసుంను(నాన్ రిఫండబుల్) ఈ నెల 23వ తారీఖు లోపు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ నెల 24-12-2024న ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా హెచ్చు మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి సదరు బార్ ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు. వెబ్ సైట్ http://apcpe.aptonline.in , మరింత సమాచారం కొరకు 8074396416 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ గా నెక్కంటి



**కృత్తివెన్ను,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మండల డిస్టిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి ఊహించినట్లుగానే నెక్కంటి విజయభాస్కరరావు డీసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం నాడు నిర్వహించిన డిసి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విజయభాస్కరరావు ఎన్నిక అవ్వగా ఈ మేరకు ఎన్నికల అధికారిణి జి పద్మావతి ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని విజయభాస్కరరావుకు అందించారు. ఈ సందర్భంగా కృత్తివెన్ను మండల పరిషత్ కార్యాలయానికి హాజరైన పలువురు తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనను అభినందించారు. మండల టిడిపి అధ్యక్షుడు ఒడుగు తులసిరావు మండల టిడిపి మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు సూరగని బ్రహ్మం వీ హరిబాబూ మురళి బంగారాజు కుటమి నాయుకులు పాల్గొన్నారు

# ఘనంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల జన్మదిన వేడుక



**మచిలీపట్నం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పిసిసి అధ్యక్షురాలు రాజన్న ముద్దుబిడ్డ మన ప్రియతమ నాయకురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన సందర్భంగా కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం మచిలీపట్నం నందు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిన మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ ఈ సందర్భంగా అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి నాయకత్వ లక్షణాలు పోరాటపటిమ పుణికి పుచ్చుకున్న షర్మిలా రెడ్డి వేల కిలోమీటర్లు మగవారికి సాధ్యం కానీ పాదయాత్రను చేపట్టారన్నారు కానీ పాదయాత్ర అనంతరం షర్మిల కి వస్తున్నటువంటి ప్రజాదరణను చూసి ఓర్వలేక జగన్ సొంత చెల్లిని మోసం చేశారన్నారు కానీ పట్టు వదలని విక్రమార్కునిలా షర్మిల గారు నిత్యం ప్రజలతో మమేకమై కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టారన్నారు షర్మిల గారు చేస్తున్నటువంటి పోరాటం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న పాలక ప్రతిపక్షాల మీద, ఎందుకంటే ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన పాలక ప్రతిపక్షాలు విశాఖ ఉక్కును కడప ఉక్కు పరిశ్రమను విశాఖ రైల్వే జోన్ పోలవరం రాజధాని నిర్మాణం అన్నింటికీ ఢిల్లీలో తాకట్టు పెట్టిన చంద్రబాబు జగన్ , రాష్ట్రానికి న్యాయం జరగాలంటే కేంద్రంలో రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడితే గాని రాష్ట్రానికి రావాల్సిన నిధులు పరిశ్రమలు రిజర్వాయర్లు అన్నీ వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచలి చంద్రశేఖర్, జిల్లా సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ నల్లబోలు శామ్యూల్, అబ్దుల్ రజాక్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కమిటీ వైస్ చైర్మన్గా బొర్రా ఏడుకొండలు



**కృత్తివెన్ను,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మంగళవారం నాడు నిర్వహించబడిన డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఎన్నికలలో కృత్తివెన్ను మండలం డీసీ వైస్ చైర్మన్ గా బొర్రా ఏడుకొండలు ఎన్నికయ్యారు బొర్రా ఏడుకొండలు డిసి వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిణి జి పద్మావతి ధ్రువీకరణ పత్రాన్ని ఆయనకు అందజేశారు. చైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావు ఎన్నికవ్వగా వైస్ చైర్మన్ గా బొర్రా ఏడుకొండలు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు కృత్తివెన్ను మండల పరిషత్ కార్యాలయానికి హాజరైన ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# కాకులపాడు ఛానల్ డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా కొమ్మారెడ్డి రాజేష్ ఎన్నిక



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కాకులపాడు ఛానల్ నీటి సంఘం ఎన్నికల అధికారి, కృష్ణాజిల్లా మార్కెటింగ్ అధికారి లింగంపల్లి నిత్యానందం, అబ్దుల్ మస్తాన్ బేగ్ ఉప ఎన్నికల అధికారి, అసిస్టెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ గుడివాడ వారి పర్యవేక్షణలో నిర్వహించారు. కాకులపాడు ఛానల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా కొమ్మారెడ్డి రాజేష్, వైస్ చైర్మన్ గా నల్లబోయిన గోపాలకృష్ణ, సభ్యులుగా శనగల రాజశేఖర్ రెడ్డి, కలపాల వెంకట వీరభద్రరావు, చలమలశెట్టి వెంకట శివ కుమార్, తుమ్మల విష్ణువర్ధన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు , దంటకుంట్ల సర్పంచ్ యజ్జవరపు వెంకట రంగారావు,మ- న్నంగి శేషగిరిరావు, కొమ్మారెడ్డి రాజేష్, నల్లిపోయిన గోపాలకృష్ణ, ఎన్నికైన సభ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి రాజేష్ మాట్లాడుతూ చిన్న వయసులో పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు గన్నవరం గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షుడు దయ్యాల రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి రైతుకు నీరు అందేటట్లు కృషి చేస్తానని ప్రతి గ్రామానికి సాగునీరు తాగునీరు అందించడంలో కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడికొండ సూర్యప్రకాష్ రావు , జాస్తి భూపతి రావు, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రామకృష్ణ, కొండపావులూరు శాస్త్రి, లింగం నవీన్, యజ్జవరపు వెంకట కృష్ణారావు, యజ్జవరపు గణపతి, యజ్జవరపు శ్రీను, మేడికొండ సోంబాబు, సజ్జా చలపతిరావు, మొవ్వ శ్రీనివాసరావు, మాదల శ్రీనివాసరావు, మొవ్వ వంశి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎల్ ఎస్ డీ జి ట్రైనింగ్



**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల వెలుగు కార్యాలయంలో గ్రామ సర్పంచ్ లకు ఎల్ ఎస్ డి సి ట్రైనింగ్ జరిగినట్లు ఎంపీడీవో చిన్న రత్నాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో సుస్థిర అభివృద్ధి వాటి లక్ష్యాలను సాధించేందుకు శిక్షణ ఇచ్చినట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల లెవెల్ అధికారులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవాని, శివకుమారి గ్రామ సెక్రటరీలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి బస్టాండ్ సెంటర్లో పిన్నిబోయిన శ్రీనివాస్(కొండ, శోభనాపురం ) ఇటీవల నూతనంగా ప్రారంభించిన స్నేహలత స్వీట్స్ & బేకరి సందర్శించి వ్యాపార అభివృద్ధి జరగాలని శు భాకాంక్షలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు హరిబాబు యాదవ్ తదితరులు -ఆగిరిపల్లి, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :

# గ్రామ సదస్సులో 3 దరఖాస్తులు



**ఆగిరిపల్లి,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** తోటపల్లి లో మంగళవారం నిర్వహించిన రీ సర్వే గ్రామ సదస్సులో 3 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్ తెలిపారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ సదస్సులో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పెనుమల మరియన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,రెవిన్యూ కార్యదర్శి,రెవిన్యూ ఉద్యోగు లు,సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జమిలికి వైసీపీ బీఆర్ఎస్ సై ?

జమిలి ఎన్నికల విషయంలో దేశంలో ఇపుడు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు అన్నీ కూడా జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. అసలు ఈ బిల్లుకి పార్లమెంట్ లో ప్రవేశపెట్టే అర్హత లేదని కూడా గట్టిగా వాదిస్తున్నాయి. ఈ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని కూడా స్పష్టం చేస్తున్నాయి.ఈ బిల్లు లోక్ సభలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రచ్చ సాగింది. ఈ బిల్లుని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అలాగే ఎస్పీ తృణమూల్ కాంగ్రెస్ డీఎంకే, శరద్ పవార్ కి చెందిన ఎన్సీపీ కూడా జమిలి వద్దు అని స్పష్టం చేసింది.మొత్తం మీద ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టి జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని ఎన్డీయే ప్రభుత్వం భావిస్తోంది. అయితే బిల్లుని సభలో ప్రవేశపెట్టి జేపీసీకి పంపించందుకు డివిజన్ కు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు.ఈ బిల్లుకు అనుకూలంగా 269 మంది సభ్యులు ఓటు వేశారు. వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టడంతో పాటు జేపీసీకి కూడా చర్చకు వెళుంది అన్న మాట.ఇదిలా ఉంటే పార్లమెంట్ లో తటస్థ పార్టీలు ఉన్నాయి. లోక్ సభలో వాటికి 11 ఎంపీలు ఉన్నారు. లోక్ సభలో వైసీపీకి ఆ విధంగా నలుగురు ఎంపీలు ఉన్నారు. వైసీపీ అయితే జమిలి ఎన్నికలకు మద్దతుగానే ఉంది అని అంటున్నారు. ఎందుకంటే ఆ పార్టీ కీలక నాయకుడు రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి 2027లోనే జమిలి ఎన్నికలు వస్తాయని తరచూ చెబుతున్నారు.తొందరగా ఎన్నికలు వస్తే తమ పార్టీకి మరో చాన్స్ దక్కుతుందన్న ఆశ వైసీపీలో ఉంది. పైగా ఏపీలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదని అందువల్ల తమకు కలసి వస్తుందని కూడా భావిస్తోంది. అందుకే జమిలిని వైసీపీ గట్టిగా కోరుకుంటోంది.మరో వైపు చూస్తే బీఆర్ఎస్ కి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరు. కానీ రాజ్యసభలో ఉన్నారు. ఆ పార్టీ సైతం జమిలికి మద్దతుగానే ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే జమిలి వస్తే తెలంగాణాలో మరోసారి గులాబీ జెండా పాతవచ్చు అన్నది ఆ పార్టీ ఆలోచన అంటున్నారు.మొత్తానికి ఈ రెండు ప్రాంతీయ పార్టీలు అయితే తన సొంత రాజకీయం కోసం జమిలి ఎన్నికలను కోరుకుంటున్నాయని అంటున్నారు. అయితే ఏపీలో టీడీపీ జనసేన జమిలికి మద్దతు ఇస్తున్న వేళ వైసీపీ కూడా జై కొట్టడం అంటే ఎన్డీయే విధానాలకు మద్దతు ఇస్తున్నట్లే అని అంటున్నారు. ఇండియా కూటమిలో చేరడానికి వైసీపీ ప్రయత్నాలు చేస్తుంది అన్న ప్రచారం ఒక వైపు ఉంది. అలాగే మమతా బెనర్జీ కొత్త కూటమికి ఏర్పాటు చేస్తే అందులో చేరడానికి కూడా వైసీపీ చూస్తోంది అని అంటున్నారు.కానీ వైసీపీ జమిలి వైపు చూస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ అయితే జమిలి ఎన్నికల బిల్లునే లోక్ సభలో ప్రవేశ పెట్టవద్దు అంటోంది. మొత్తానికి చూస్తే బీఆర్ఎస్ వైసీపీ జాతీయ స్థాయిలో ఏ కూటమి వైపు లేకుండా తన తటస్థ విధానాలను కొనసాగిస్తూ జమిలికి జై కొడుతున్నారు ఇది అంతిమంగా ఎన్డీయేకు లాభం అని అంటున్నారు. మరి నిజంగా ముందస్తుగా అంటే 2027లో జమిలి ఎన్నికలు జరగకపోతే వ్రతం చెడి ఫలం దక్కని తీరున అటు ఎన్డీయేకి ఇటు ఇండియా కూటమికి కాకుండా పోయే ప్రమాదం ఉందని కూడా విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.

### ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ వెంకటేశ్వరరావు.

**మచిలిపట్నం డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)** నియమ నిబంధనలు అతిక్రమించి, అతివేగంతో ప్రయాణించినా, పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణికులను ఆటోలలో ఎక్కించినా భారీ పెనాల్టీలు విధించడం జరుగుతుందని,



మరోసారి నిబంధనలు అతిక్రమిస్తే శిక్షలు కూడా కఠినంగా ఉంటాయని, బందరు ట్రాఫిక్ ఎస్.ఐ. ఎస్ వెంకటేశ్వరరావు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. తాము తరచూ తనిఖీలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. సోమవారం ఆ బడి పిల్లలు ఆటో తోస్తూ కనిపిస్తున్న దృశ్యంపై వచ్చిన దానికి స్పందనగా బందరు ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ వెంకటేశ్వరరావు, నగరంలో ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అతివేగంగా ఆటోలు నడపడం, పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను, ప్రయాణికులను ఎక్కిస్తే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డు నియమ నిబంధనలు అతిక్రమిస్తే శిక్షలు కూడా కఠిన తరంగా ఉంటాయన్నారు. అలాగే పాఠశాల యాజమాన్యంతో కూడా మాట్లాడి బడి పిల్లలందరూ, ఆటోలు తోయకుండా జాగ్రత్తగా చూడాలని, ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికై సమన్వయంతో పనిచేయాలి

### ఏపీఎస్ఐఆర్డి పిఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ రమేష్




**చేజర్ల డిసెంబరు 17 (వార్తాప్రభ)** గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని ప్రజా ప్రతినిధులతో మమేకమై సమన్వయంతో పనిచేయాలని ఏపీఎస్ఐఆర్డి పిఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంపిడిఓ యన్.విజయలలిత ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయలో మంగళవారం ప్రజా ప్రతినిధుల కు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఐఆర్డి పిఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల యొక్క జీవన ప్రమాణాలతో పాటు వారి ఆర్థిక పరిస్థితిపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాల్లో ప్రజలతో మమేకమై పనిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డియల్.పి.ఓ డి.నారాయణ జిల్లా ట్రైనింగ్ మేనేజర్ ఎ.వై.శివ విస్తారనాధికారి ఆర్.డబ్ల్యు.యస్ ఏ.ఈ ఎపియం సృజన వైద్యాధికారి ఐసిడియస్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు ను నమ్మించి గొంతు కోసిన కూటమి ప్రభుత్వ పెద్దలు

■ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాలంటీర్లు ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్ లకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటిర్స్ అసోసియేషన్,ఏ ఐ వై ఎఫ్ ఆద్వర్యంలో 50 గంటల ఆత్మ గౌరవ దీక్ష రెండో రోజు హనుమాన్ పేట దాసరి భవన్ వద్ద కొనసాగింది.ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాలంటీర్లు కు న్యాయం చేస్తానని 10,000 గౌరవ వేతనం ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఇప్పుడు గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తూ జీవో జారీ చేయలేదని చెప్పడం సరికాదని గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తూ జీవో ఇవ్వకుంటే ఇప్పుడున్న ప్రభుత్వం నూతన జిఓ ఇచ్చి వాలంటీర్లు ను కొనసాగించాలని అన్నారు.వాలంటీర్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని పదివేల గౌరవ వేతనం ఇవ్వాలని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవింద రాజులు,మమత, సరోజని,రాజేష్, వాసు,శిరీష,జంగాల చైతన్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం అయోధ్య నగర్ లో ఆధునిక మరుగుదొడ్లను నిర్మించండి

■ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల కోసం అయోధ్య నగర్ లో ఆధునిక మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులను విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా దుర్గాపురం, ముత్యాలంపాడు, అయోధ్య నగర్ కర్మల భవనాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కర్మల భవనాలో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు, ఏజెన్సీ వారి నిర్వహణలో ఉన్న కర్మల భవనాల నిర్వహణ ఎలా ఉందని పరిశీలించారు. అయోధ్య నగర్ లో ఉన్న సామాజిక భవనాన్ని పరిశీలించి ఉన్న మరమ్మతులను త్వరగా చేయాలని ఆదేశించారు. అయోధ్య నగర్, రాఘవేంద్ర థియేటర్ యోగ హాల్ వద్ద ప్రజల కొరకు ఆధునిక వసతులతో మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు. దాని పక్కన గల ఖాళీ స్థలం గమనించి ప్రజలకు ఉపయోగపడేలా ఒక ప్రణాళికతో రావాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సింధూర, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త స్వీపింగ్ మిషన్స్ ని త్వరగా అందుబాటులోకి తీసుకురండి

■ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర పారిశుధ్యం మెరుగుపరిచేందుకు కొత్త స్వీపింగ్




మిషన్స్ ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గవర్నర్ పేట లో ని వెహికల్ డిపో ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ నుండి వచ్చిన 8 కొత్త స్వీపింగ్ వాహనాలను స్వీపింగ్ కు అనుగుణంగా బ్రష్ లు అమర్చి త్వరితగతిన ప్రజలకు



అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. స్వయంభు వారి సమన్వయంతో త్వరగా క్లాప్ ఆటోలను అందుబాటులోకి తీసుకొని వచ్చి పూర్తిస్థాయిలో ఇంటింటి చెత్త సేకరణ జరగాలని అధికారులను ఆదేశించారు. తరచుగా శాఖధిపతులు వెహికల్ డిపోని సందర్శించి అక్కడ మరమతుల్లో ఉన్న వాహనాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు , సుపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్ ) సత్య కుమారి, ఇన్చార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో ఏసు పాదం, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల కొరకు బ్యాటరీ వాహనం అందజేసిన సిటీ యూనియన్ బ్యాంక్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థం వస్తున్న వృద్ధ మరియు దివ్యాంగ భక్తుల కొరకు మంగళవారం సిటీ యూనియన్ బ్యాంక్ వారు 6.88 లక్షల విలువ జేయు 6 సీటింగ్ సామర్థ్యం కలిగిన 150 ఏ హెచ్ సామర్థ్యం(6 బ్యాటరీలు) 4 చక్రాల ఎలక్ట్రికల్



వాహనం ను ఆలయ ఈవో కె ఎస్ రామరావుని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వైదిక సిబ్బంది ఈ వాహనమునకు పూజలు నిర్వహించగా, ఈవో బ్యాంక్ సిబ్బంది, ఆలయ ట్రాన్స్పోర్ట్ సిబ్బందితో కలిసి వాహనము టెస్ట్ డ్రైవ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సిటీ యూనియన్ బ్యాంక్, భవానీపురం బ్రాంచ్ వారు అమ్మవారి, స్వామి వారి భక్తుల సహాయార్థం ఎలక్ట్రికల్ వాహనమును అందజేయడం చాలా శుభ పరిణామం అని, కొండపైన పెద్ద వాహనాములైతే వెనక్కి త్రిప్పుకొనుటకు ఇబ్బందిగా ఉన్నందున దేవాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ వారి సూచనల మేరకు ఇటువంటి చిన్న వాహనములు చాలా ఉపయోగ పడుతాయని, ఈ వాహనమును ప్రతి రోజు వృద్ధులు మరియు దివ్యాంగులు మరియు నడవలేని వారి సేవలో ఉంచనున్నట్లు తెలిపి, సిటీ యూనియన్ బ్యాంక్ వారిని ప్రశంసించారు.బ్యాంక్ ఎం.డి ,సీఈఓ ఎన్. కామకోడి కి ధన్యవాదములు తెలిపి, అమ్మవారి స్వామి వారి ఆశీస్సులు వీరికి ఎల్లపుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో సిటీ యూనియన్ బ్యాంక్ వారికి అమ్మవారి దర్శనం కల్పించి, ఆలయ వేదపండితులుచే వీరికి వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిటీ యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వేమూరి రమేష్ కుమార్, బ్యాంక్ మేనేజర్ హరిహరన్, బ్యాంక్ సిబ్బంది, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో నేడే లక్కీ రెస్టారెంట్ లాంఛనంగా ప్రారంభం

### లక్కీ రెస్టారెంట్ గా రేఖలు మార్చుకున్న కోమల విలాస్ హెటల్






పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాత బస్తీలో నోరూరించే కొత్తరుచుల జాతర సిద్ధమౌతోంది. పేద బడుగు లవర్గాలకు అందుబాటులో, అలాగే శాఖాహార, మాంసాహార ప్రియులకుఅందుబాటులో ఉండే ధరలతో ఘుమఘుమల పసందైన విందుభోజనం, అల్పాహారం అందుబాటులోకి వస్తున్నాయని వారు తెలిపారు.సుమారు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కొత్తపేట కోమల విలాస్హెరిటల్ నేడు లక్కీ రెస్టారెంట్ గా కొత్త హంగులుసంతరించుకుంది. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ప్రముఖవ్యాపారవేత్త ఎస్ కే ఖాజా మోహినుద్దీన్,రాళ్లపల్లి లక్ష్మి భాగస్వామ్యం తో కోమల వికాస్సరికొత్తగా రూపాంతరం చెందింది. ఆధునిక హంగులుఅద్దుకొంది. ఐతేగతంలో పాతబస్తీలో ఎన్నడూ లేనంత అట్టహాసంగా తయారు చేసినఈ రెస్టారెంట్ లో ప్రతిరోజూ ఉదయం 4 గంటలకే కిచిడి... పాయపరోటా... ఆహార ప్రియులకు అందుబాటులో ఉంటుందని, 6 గంటలనుంచి అన్నిరకాల అల్పాహారాలు సిద్ధంగా వుంటాయని ఆయనతెలిపారు. మధ్యాహ్నం శాఖాహార భోజనాలు, అన్ని రకాల బిర్యానీలుఉంటాయని వినియోగదారులు భరించే ధరలకే తాముఅందిస్తామన్నారు. వీటితో పాటుగా ఇరానీ చాయ్,గ్రిల్డ్ చికెన్,అరేబియా షవరమా కూడా తాము అందుబాటులోకి తెస్తునట్టు ఖాజామోహినుద్దీన్, రాళ్లపల్లి లక్ష్మి వివరించారు. అలాగే కే ఎఫ్ సి బ్రాండ్ చికెన్ కూడాతాము అందుబాటులో తెచ్చే ఆలోచన కూడా ఉందని వారుతెలిపారు.

# అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజకుమారి కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళాభ్యుదయానికి నిత్యం పాటుపడిన చంద్ర రాజకుమారి 6 వ,వర్ధంతి కార్యక్రమం 53 డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగింది. మహిళా సమైక్య సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్. కోరగంజి దుర్గమ్మ ఎన్టీఆర్ జిల్లా మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి బంకా ఝాన్సీ లక్ష్మి. రత్నకుమారి కి చిత్రపటానికి పుష్పమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు. రాష్ట్ర అధ్యక్షురాలుగా మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన రత్న కుమారి స్ఫూర్తితో మహిళల పై జరుగుతున్న అన్యాయాల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మహిళలు ఉద్యమించవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ నాయకులు, ఆర్ లక్ష్మి,పిల్లి అప్పల నరసమ్మ, కొట్టు విజయలక్ష్మి, ఎస్ కె శంషాద్ బేగం, రత్నకుమారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాల్గొనగా నగర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు. కొట్టు రమణారావు ,డివిజన్ సహాయ కార్యదర్శి రాయిన గురునాథం, పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

# జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం



జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో జాతీయస్థాయి జంప్ రోప్ (స్కిప్పింగ్) పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ టీచర్ దీప మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో తమ అత్యుత్తమ ప్రదర్శన ద్వారా ఆయా విద్యార్థులు రాజస్థాన్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో సిహెచ్ రాజీ వెంకటేశ్వరి (7వ తరగతి), ఎం తులసి (8వ తరగతి), బి బిందు (6వ తరగతి) విద్యార్థులు బంగారం,రజీత, క్యాంసం పథకాలు సాధించి జాతి స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇదే పోటీలలో పాల్గొన్న ఇతర విద్యార్థులు కూడా చక్కని ప్రతిభ కనబరిచి గుర్తింపు పత్రాలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సంతోష్ కుమార్, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# పోక్సో చట్టంపై విద్యార్థులకు సూచనలు

**చేజర్ల డిసెంబరు 17 (వార్తాప్రభ)** విద్యార్థులందరూ పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సంఘం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి మంగళవారం చేజెర్లలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టం అమలు తీరుపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు తెలియ జేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించి చట్టాన్ని అమలు అమలు పరిచి కఠినంగా శిక్షిస్తుందని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు.



# సెల్ ఫోన్ షాపులో లూటీకి విఫల యత్నం.

- ప్రధాన రహదారుల్లో సైతం పెచ్చుమీరుతున్న దొంగతనాలు.
- గస్తీ లేక రోజు రోజుకి పెరిగిపోతున్న చోరీలు.
- నగరంలో రోజు రోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నాయి.



**మచిలిపట్నం డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇన్నాళ్లు దొంగలు మారుమూల ప్రాంతాలే టార్గెట్గా తమ పనులు చాకచక్యంగా చక్క బెట్టుకున్నారు. నేడు ప్రధాన రహదారుల్లో సైతం షాపులు కొల్లగొట్టడానికి విఫల యత్నం చేసి, ఒక షాపులో మాత్రం 9500 రూపాయలు చోరీ చేశారు. రాబర్ట్ సన్ పేట పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో మున్సిపల్ ప్రధాన పార్క్ పక్కన షాపింగ్ కాంప్లెక్స్ లో 6 షాపుల్లో దొంగలకు యత్నం చేశారు. గునపాలు తదితర ఆయుధాలతో, షాపుల తాళాలు, షట్టర్ తాళాలు, పగుల కొట్టి దొంగతనం చేయడంలో విఫలం అయ్యారు. దానివల్ల పెను ప్రమాదమే తప్పింది. ఒక్క మెగా సైబర్ కేఫ్ లో మాత్రం దొంగలు 9500/- రూపాయలు దాకా నగదు దోచుకోవడం జరిగింది.

**నగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న దొంగతనాలు :**నగరంలో దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దొంగలు కూడా చాకచక్యంగా వ్యవహరిస్తూ వారి పనులు చక్కబెట్టుకుంటున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నిమిత్తం, నగరంలోని అధిక శాతం పోలీసులు బందోబస్తుకై గన్నవరం తదితర ప్రాంతాలకు వెళ్లారు. ఇదే అదునుగా తీసుకుని, ప్రధాన రహదారి వెంట షాపులు కొల్లగొడదామని తీవ్ర ప్రయత్నం చేసి దొంగలు కొంత మేర సఫలం అయ్యారు. షాపు తాళాలు పగలగొట్టినా, షట్టర్ తాళాలు తీయడంలో విఫలం చెందడం వల్ల ఒక్క షాపులో మాత్రమే నగదు దోచుకున్నారు. లేకపోతే పైన నష్టమే సంభవించేది. ఈ దొంగతనం ద్వారా దొంగలు పోలీసులకే సవాలు విసిరినట్లు అయ్యింది. నగర ప్రజలు అనుక్షణం వ్యాపారులకు మనశ్శాంతి లేకుండా బిక్కు బిక్కు మని జీవనం గడుపుతున్నారు.ప్రధాన పార్కు సమీపంలో, పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలో ఆరు షాపులను పగలగొట్టిన దొంగలు నైపుణ్యం గలవారిగా కనిపించారు. క్లూస్ టీం దొంగతనం చేయడానికి ప్రయత్నించిన షాపుల్లోనూ, దొంగతనం జరిగిన షాపులోనూ వేలిముద్రలను నిశితంగా పరిశీలించారు. దొంగలు వాడిన పరికరం, గునపం అవడం వల్ల వాటి మీద వేలిముద్రలను గుర్తించలేమని క్లూస్ టీం తెలిపారు. దొంగతనం చేయడానికి ప్రయత్నించిన తీరు చూస్తుంటే అంతర్రాష్ట్ర దొంగలలా? లేక రాష్ట్రీయ దొంగల అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇటీవల నగరంలోనూ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ దొంగతనాలు ఎక్కువ అయ్యాయి. దొంగలు పోలీసులకే సవాలు విసరడం పట్ల, నగర ప్రజలు నిర్ఘాంత పోయారు. తమ షాపు షట్టర్ లను ఇష్టా రీతిగా పగలగొట్టడం వల్ల తాము రిపేర్ చేయించుకోవాలంటే వేలాది రూపాయలు ఖర్చవుతుందని, ధాత్రి సెల్ షాప్ యజమాని తమ్మన కుమార సురేష్, ఎస్ వి మొబైల్స్ యజమాని మరకాని వాసు ఆవేదన వ్యక్తం చేశారు. కార్తికేయ మొబైల్స్, బిగ్ సి 2, పవన్ ఆటోమొబైల్స్ షాపుల్లో దొంగలు తాళాలు పగలగొట్టి, షట్టర్లు తీయడానికి తీవ్ర ప్రయత్నం చేసి విఫలం చెందారు. ఒక్క మెగా సైబర్ కేఫ్ లో మాత్రం 9500/- రూపాయలు నగదు దోచుకున్నారని తెలిపారు. జనసేన బందరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ, గడ్డం రాజు తదితరులు దొంగతనం చేయడానికి ప్రయత్నించిన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటికైనా పోలీసు శాఖ స్పందించి పటిష్ఠ నిఘా ఏర్పాట్లు చేయాలని, దొంగతనాలను అరికట్టి, దొంగల్ని వేగవంతంగా పట్టుకునే లాగా చర్యలు తీసుకోవాలని, నగర ప్రజలు సుఖశాంతులతో శాంతిభద్రతలతో, ఆనందంగా విలసిల్లే లాగా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

### నూజివీడులో జరిగిన గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్న కూటమి నేతలపై విమర్శలకు కారణమైన

## మరీదు శివరామకృష్ణపై చర్యలు తీసుకోవాలి

**నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణిబాబు**



**నూజివీడు డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణపై జనసేన పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని నూజివీడు జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు డిమాండ్ చేశారు. గౌడ సంఘం ఎంతో ఘనంగా దివంగత నేత, స్వతంత్ర సమరయోధులు గౌతు లచ్చన్న కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. అయితే ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పార్థసారథి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు, ఎమ్మెల్యే గౌతు శిరీష, ఇతర టిడిపి, జనసేన నాయకులతో పాటు వైసిపి నేత జోగి రమేష్ ర్యాలీలో పాల్గొనడం వివాదాస్పదం అయింది అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జోగి రమేష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా విడిచిపెట్టలేదన్నారు. అలాంటి వ్యక్తితో కూటమి ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో ఉన్న ముఖ్య నేతలు పాల్గొనడం వివాదాస్పదం అయిందన్నారు. మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష లు సైతం క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది అన్నారు. వైసీపీ నేత జోగి రమేష్ తో టిడిపి మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ర్యాలీలో పాల్గొనటంపై కూటమి ప్రభుత్వంలోని టిడిపి, జనసేన కార్యకర్తలు నాయకులు మధ్య తీవ్ర విమర్శలు రావడానికి ముఖ్య కారణం శివరామకృష్ణయ్య అని బర్మా ఫణిబాబు మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా వీరిపై అనేక విమర్శలు వెల్లువెత్తయన్నారు. గౌతు లచ్చన్న విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించిన మరీదు శివరామకృష్ణ దీనికి సమాధానం చెప్పాలన్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న శివరామకృష్ణ నూజివీడు నియోజకవర్గం లోని జనసేన పార్టీలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాడని విమర్శించారు. గతంలో ఆగిరిపల్లి లో జనసేన పార్టీ జెండాపై మూత్రం పోసిన వైసిపి వ్యక్తికి అండగా ఉండి, ఆ కేసులు నీరుగార్చడంలో శివరామకృష్ణ ముఖ్యపాత్ర పోషించినట్లు ఈ సందర్భంగా బర్మా ఫణిబాబు గుర్తుకు తెచ్చారు. వీటన్నిటికీ కారణమైన శివరామకృష్ణ కూటమి ప్రభుత్వానికి, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో తమను వైసిపి కోవర్టులని తప్పుడు ప్రచారం చేసిన శివరామకృష్ణపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి శివ, తోట వెంకట్రావు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## నీటి సంఘాల్లో గెలుపొందిన వారికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో సన్మానం

**తీర ప్రాంత గ్రామ రైతులకు మండలి బుద్ధ ప్రసాద్ అత్యంత ప్రాధాన్యత**

**డీసీ చైర్మన్ బీసీలకు ఇవ్వడం చాలా సంతోషం**



**కోడూరు, డిసెంబర్17 (వార్త ప్రభ) :**ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆశయాలు అనుగుణంగా నీటి సంఘ అధ్యక్షులు పనిచేయాలని, తీర ప్రాంత గ్రామ రైతులను దృష్టిలో పెట్టుకొని డీసీ చైర్మన్ ను రామకృష్ణాపురం గ్రామానికి కేటాయించినట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య అన్నారు.మంగళవారం నాడు డీసీ చైర్మన్ గా దేవన బోయన వెంకటేశ్వరరావు, వైస్ డీసీ చైర్మన్ బచ్చు రంగనాథ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ నూతన నీటి సంఘ అధ్యక్షులను స్థానిక జనసేన పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాలైన రామకృష్ణ పురం, హంసలదీవి వంటి గ్రామాలకు నీటి సంఘం అధ్యక్షులుగా బీసీలకు ఇవ్వడం, డీసీ చైర్మన్ బీసీలకు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.నూతన అధ్యక్షులుగా నియమితులైన వారి చేతుల మీదగా కేకు కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు లంకే భాస్కరరావు , నీటి సంఘాల అధ్యక్షులు బడే బావ న్నారాయణ , ఇజ్జినేని శివాజీ,రేపల్లె రవీంద్రబాబు, చుండూరి శివ నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు , గుడిసేవ సూర్యనారాయణ,సిద్ధినేని అశోక్ నాయుడు,పూత బోయన కరుణ్ కుమార్, పూతబోయనసీతారత్న సాయిబాబు, కాగిత రామారావు,చందన నరసింహారావు, జరుగు పోతురాజు, తోట సోమశేఖర రావు,తోట రాంబాబు, కొప్పనాతి సత్యనారాయణ, కొల్లి వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు, కోట సుబ్బారావు,య ర్రంశెట్టి దామోదర్ రావు,జరుగు లక్ష్మణ,అప్పికట్ల వినోద్ కడవకొల్లు రంగ, చిట్టిప్రోలు ఉత్తేజ్,బచ్చు పూర్ణచంద్రరావు, ముప్పరి శెట్టి చంటి, గోరిపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో ప్రైవేటు బస్సు ఢీ యువకుడు మృతి



**మచిలిపట్నం డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం స్థానిక చాలరస్తా సెంటర్ శ్రీ పాద ఫంక్షన్ హాల్ వద్ద అతి వేగంగా వెళు న్న ప్రైవేటు బస్ ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందాడు. మృతుడు గొడుగు పేటకు చెందిన కుంభం వరప్రసాద్ (21) గా పోలీసుల గుర్తించారు. ప్రతిరోజు హైదరాబాదు నుండి మచిలీపట్నం కు ప్రయాణం చేస్తున్న కావేరి ట్రావెల్స్ కు చెందిన బస్సు అతివేగంగా ఢీకొట్టడంతో మృతి చెందాడని స్థానికులు వాపోతున్నారు. ప్రమాదం జరిగిన సంఘటన చూసి స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇటీవల కాలంలో మూడు స్తంభాల సెంటర్ నుంచి కోనే సెంటర్ వరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అతివేగంగా వస్తున్నాయని వాటి వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు కొంతమంది ఆందోళన చెందుతున్నారు. పాల వ్యాపారి బస్సు ప్రమాదంలో మృతి చెందడంలో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. ప్రమాదం పై కేసు నమోదు చేసిన ఆర్ పేట పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఆంధ్ర రత్న భవన్ లో పీ సి సి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రరత్న భవన్ లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో ఏపీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిలా రెడ్డి 51వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీసిసి ఉపాధ్యక్షులు వి.గురునాధం , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ , ఏపీసీసీ ప్రధాన కార్యదర్శిలు బైపుడి నాగేశ్వరరావు, షేక్ కుర్షిదా,విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త మీసాల రాజేశ్వరరావు, ఎపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ , పోతురాజు, ఏసుదాసు , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు , ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేములు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పీటర్ జోసెఫ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రవీణ్, జాన్ , విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు మండేపూడి సునీత, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రమీల గాంధీ, డివిజన్ అధ్యక్షులు తమ్మిన పూర్ణిమ, బగ్గా రమణ , గోపికృష్ణ, వల్లి, సిటీ కాంగ్రెస్ నాయకులు గణేష్, సుభాష్, సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్ షారోన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి పొదుపు రేపటి నిధి




**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):-** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా ఏపీ జెన్కో శిక్షణా కేంద్రంలో విద్యుత్ పొదుపు ఆవశ్యకతను వివరిస్తూ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ మానవునికి పంచప్రాణాలతో పాటు ఆరో ప్రాణంగా ఒక నిత్యావసర వస్తువుగా మారింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో సహజ వనరుల త్వరితగతిన అంతరించిపోతున్నాయి. ఈ సౌలభ్యాన్ని భావితరాలకు అందించాలంటే ఈరోజు విద్యుత్ పొదుపు చేయడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. శిక్షణా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని అందరికీ వారి ఇంట్లోనూ మరియు ఆఫీసులోనూ విద్యుత్ పొదుపు ఆవశ్యకతను తెలియ చేయాలని చెప్పారు. ఈ విషయాన్ని వారి పిల్లలకి కూడా అలవాటు చేయాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ కె.సుశీల జిఎం (హెచ్ఆర్ ) ఉప్పాల శ్రీనివాసరావు, ఎస్ ఇ వెంకట్రావు, ఇంజనీర్లు, గణాంక శాఖ సిబ్బంది, కెమికల్ విభాగం, ఓ ఎం స్టాఫ్ ,కాంట్రాక్టర్ కార్మికులు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై మండల స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):-** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అంశంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జీపీడీపీ ఆక్టివిటీస్, 9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాధులు కలిగిన ఆరోగ్యవంతమైన బాలాహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఐఆర్డీ జాయింట్ డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను సక్రమంగా రూపొందించుకుని అమలు చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న హాజరయ్యారు. ఎంపీడీవో సునీత శర్మ, ఈవో పీఆర్ అండ్ ఆర్డీ మనోజ్ కోర్సు డైరెక్టర్, సహాయ కోర్సు డైరెక్టర్లుగా వ్యవహరించారు.

## సోమశిల ప్రాజెక్టు దక్షిణ కాలువ చైర్మన్ గా కేశవ చౌదరి ఎన్నిక



**చేజర్ల డిసెంబరు 17 (వార్తాప్రభ)** సోమశిల ప్రాజెక్టు దక్షిణ కాలువ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగుల వెల్లటూరు గ్రామానికి చెందిన వేలూరు కేశవ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చేజర్ల సంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్షులు ఉపాధ్యక్షుల నియామక సమావేశంలో సంబంధిత అధికారులు దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో సోమశిల ప్రాజెక్టు దక్షిణ కాలువ చైర్మన్ గా వేలూరి కేశవ చౌదరిని కమిటీ అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా కేశవ చౌదరి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రైతులకు వ్యవసాయ నీటి అవసరాలు వినియోగంలో బాధ్యతగా వ్యవహరిస్తూ రైతులకు అండగ ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి 24 ఎల్ కాలువ అధ్యక్షులు ఉడతా హజరత్తయ్య సభ్యులు రావి ప్రసాద్ రెడ్డి తదితర సాగునీటి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతు బజార్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు భవానిపురం రైతు బజార్ ను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి సందర్శించారు. రైతు బజార్ లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని దుకాణదారులకు సూచించారు. పశువులు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలని నిరుపయోగంగా ఉన్న వర్మీ కంపోస్ట్ షెడ్డును తొలగించాలని ఎస్టేట్ ఆఫీసర్ కు తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి రైతు బజార్ లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. కూటమి నేతలు కేసన రమేష్, ముదిరాజ్ శివాజీ, ముదిగొండ శివ, బొల్లెపల్లి కోటేశ్వరరావు, తిరుపతి సురేష్, పగడాల కృష్ణ, వేంపల్లి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ పై శిక్షణ






**కలువాయి డిసెంబర్ 17 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ ఎల్ఎస్డిజిఎస్ పై మండల స్థాయిలో రెండు రోజుల ఓరియన్టేషన్ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఏపియం రవి ఇన్చార్జి ఈవోపీఆర్డి రమేష్ అంగన్వాడీ సూపర్వైజర్ లు రాజేశ్వరి పద్మ అన్ని గ్రామాల సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాల తెలుగు రాతకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడో బహుమతి

**విజేతకి కృష్ణా జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా సర్టిఫికెట్, మెడల్స్ అందజేత**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రా, తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు చేతిరాత పోటీల్లో విజయవాడ సింగ్ నగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్ కే బేగ్ హైస్కూలు కి చెందిన డి ధరణి ప్రియ మూడో బహుమతి కైవసం చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో చేతిరాత పోటీల్లో 11,624 మంది పాల్గొన్నారు.ఈ పోటీల్లో విద్యార్థుల్లో 3 వ ర్యాంకు సాధించిన ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ ఎంకే బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న కుమారి డి ధరణి ప్రియ కు కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే. బాలాజీ., చేతుల మీదుగా మచిలీపట్నం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సర్టిఫికెట్, మెడల్స్ అందజేశారు. తన నైపుణ్యం చాటుకున్న విజేత కు,ఆమె తల్లిదండ్రులకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పరిశా వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విజేత జాతీయ స్థాయిలో చేతిరాత పోటీకి కు అర్హత సాదించిన సందర్భంగా ఆ బాలిక అక్కడ కూడా విజేతగా నిలిచిన రాష్ట్రంలో ప్రత్యేక స్తానం పొందాలని ప్రధానోఆధ్యాయులు ఆకాంక్షించారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన నాయకులకు సన్మానం చేసిన కాంగ్రెస్ నేత బండి రమేష్..



**కూకట్ పల్లి,డిసెంబర్ 17(వార్తాప్రభ):**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన పలువురిని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సన్మానించారు.అధ్యక్షుడిగా గెలిచిన బొమ్మక అజయ్,ఎండి సలీం కూకట్ పల్లి నియో జకవర్గ ప్రెసిడెంట్, ఎండి ఆరిఫ్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ ,ఎండి సుల్తాన్ కుకట్ పల్లి బాలాజీ నగర్ యూత్ ప్రెసిడెంట్,జోగారావు కూకట్పల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్, డి ప్రణీత కూకట్పల్లి నియోజకవర్గ జనరల్ సెక్రటరీ, రంగస్వామి కూకట్పల్లి కే.పీ.హెచ్.బి. యూత్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో రమేష్ ని సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు అజయ్ ను అతని మిత్ర బృందాన్ని రమేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, బాకీ, యూసఫ్ ,అస్లాం, ఆయాజ్, ప్రవీణ్, నర్సింగ్ రావు , టోచర్, పర్వేజ్ , థామస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై.ఎస్.షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** – కొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ కేక్ కట్ చేసి వై.ఎస్.షర్మిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిథ్యం లేకపోయినా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలిగా షర్మిల పోషిస్తున్న పాత్ర మరువలేనిదన్నారు. పార్టీ కష్ట కాలంలో ఏమాత్రం అధైర్య పడకుండా పగ్గాలు చేపట్టి నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెబుతూ పార్టీకి అండగా ఉండి ముందుకెళు న్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో అందరి సహకారంతో రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, నాయకులు అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్, వై.కోటేశ్వరరావు, అజయ్, పృథ్వీ, ఎం.లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం పని చేస్తా

## –సిని దర్శకుడు వారణాసి సూర్యా



**హైదరాబాద్, డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశాల కోసం తాను జీవితాంతం పని చేస్తానని ప్రముఖ సినీ దర్శకుడు వారణాసి సూర్య వెల్లడింఒచారు. మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారణాసి సూర్య మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీని ఏర్పాటు చేసి, ఎన్నో ఎదురుదెబ్బలు తిని.. ఎదురైనా పోరాడి నిలిచిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం పవన్ కళ్యాణ్ అని ప్రశంసించారు. అలాంటి నాయకుడికి మద్దతు పలకడమే లక్ష్యంగా 100 రుపీస్ ఎమ్మెల్యే అనే కాన్సెప్ట్ ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఇటీవల కొంతమంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై అవాకులు చవాకులు పేతులున్నారని, నిరాధారచమైన ఆరోపణలను తాను సహించలేకపోతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జనసేనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని భవిష్యత్తులో జనసేన అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేసి పవన్ కు అండగా నిలుస్తానని ప్రముఖ సినీ దర్శకుడు వారణాసి సూర్య పేర్కొన్నారు.

# కె ఆర్ పర్వ డిసి వైస్-ఛైర్మన్ గా ఎన్నిక్కైన బాలకృష్ణారెడ్డి కి సర్టిఫికెట్ అందజేత:



**రెడ్డిగూడెండిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వ డిసి – 08 వైస్ చైర్మన్ గా ఎన్నిక్కైన నరెడ్ల బాలకృష్ణారెడ్డి కి మంగళవారం నాడు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రెడ్డిగూడెం మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) పాల్గొని బాలకృష్ణారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# "అనురాగ్" డాక్టర్ రామ్ దంపతుల సేవలు ప్రశంసనీయం

## – అనురాగ్ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల నూతన వాహనమును ప్రారంభించిన సుచిర్ ఇండియా ఛైర్మన్ లయన్ డా. వై కిరణ్







**కాప్రా, డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎలారెడ్డి గూడ నందు కల అనురాగ్ మానసిక దివ్యాంగుల పాఠశాల యందు నేడు జరిగిన నూతన వాహన ప్రారంభోత్సవానికి లయన్ డా. వై. కిరణ్, సుచిర్ ఇండియా గ్రూప్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఉదయం 10.45 ని. లకు పచ్చ జండా చూపించి, మానసిక దివ్యాంగులు సంతోషాల మధ్య ప్రారంభించారు.తదుపరి పాఠశాల యందు కల తరగతి గదులను సందర్శించి, తరగతి గదుల పరిశుభ్రతను, మరియు టీచింగ్ ఎయిడ్స్ అమర్చిన విధానమును కొనియాడారు. ఈ రోజు కార్యక్రమమును శ్రీమతి సుమ బిందు స్వాగతము పలికి, కుమారి తేజస్విని ద్వారా పుష్ప గుచ్ఛమును అందించారు. 11.15 ని.లకి శ్రీ వై. కిరణ్ జ్యోతి ప్రజ్వలనను మానసిక దివ్యాంగుల మధ్య లో గావించారు. అనంతరము ప్రార్థన గీతముతో కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిధి మాట్లాడుతూ ఈ సంస్థ గత 20 సం. ల నుండి తెలుసునని, అప్పటినుండి ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తేజము కొరవ లేకుండా, ఒక తల్లిదండ్రుల లాగా 100 మంది పిల్లల అభివృద్ధికి పాటు పడుచున్న డా. రామ్ దంపతులు ఎంతో ఆదర్శనీయమని తెలిపారు.ఈ పిల్లల అమాయకత్వపు చూపులు మరియు నిరంతరము చిరునవ్వుల తో పలకరింపులు కలిగిన ఈ ప్రత్యేక పిల్లలు, దైవముతో సమానమని, భగవంతునికి , భక్తునికి మధ్య పూజారి ఎలా సంధించుచున్నారో, అలానే ఈ పిల్లలను దైవ స్వరూపులుగా భావిస్తూ సేవలందించుచున్న డా. రామ్ దంపతులు మరియు ఉపాధ్యాయులు ఎంతో గొప్ప అని వివరించారు. గత రెండు రోజులనుండి రకరకాల కారణాల వలన ఒత్తిడి కి గురి కావడం జరిగింది. ఇక్కడికి అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాలకు వచ్చిన తరువాత ఒత్తిడి మొత్తం పోయి, ఒక మెడిటేషన్ హాల్ కు వచ్చిన అనుభూతి కలిగినది అని తెలిపారు. మిమ్ములను కలవటం ఒక ఆక్టివిటీ అని కాకుండా, ఇంకా కూడా మల్లి మల్లి మిమ్ములను అందరిని కలుస్తూనే వుంటాను అని తెలిపారు. ఆ దేవుడు వ్రాసి ఉంటేనే ఇక్కడికి రావడము జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులందరూ దీనిని ఒక వృత్తి లా కాకుండా ఎంతో ఓపికతో విసుగు లేకుండా, ప్రేమగా చూసుకుంటున్నారని అంటూ, ఏ వృత్తి లో అయితే మనకు తృప్తి ఉంటుందో, ఆ వృత్తిని మనము దైవ కార్యముగా భావించాలి. గుడి లో వుండే పూజారి భగవంతుని దగ్గర వున్నాను అని ఎంతటి గొప్ప అనుభవాన్ని పొందుతారో, ఇక్కడ వున్న మనము కూడా అదే అనుభవమును పొందుతున్నాము అని తెలిపారు. ఎటువంటి కల్మషము లేని ఈ పిల్లల మధ్యలో దేవుడు ఖచ్చితంగా ఉంటాడని విశ్వసిస్తున్నానని, మనము చేసే సేవలను అయన చూస్తుంటాడని తెలిపారు. మనిషి జీవితము శాశ్వతము కాదని మనము చేసే సేవా కార్యక్రమాలే శాశ్వతమని డా. రామ్ గారు ఈ కార్యక్రమమును ఒక తపనగా చేస్తున్నారు. ఇటువంటి డెడికేషన్ తో వ్యాపారములు చేసిన యెడల కోట్లు గడించ వచ్చు. కానీ, ఎంత సంపాదించినా కూడా మనస్ఫూర్తిగా నవ్వుకోలేని జీవితము వ్యర్థమని అన్నారు.చివరగా ఈ పిల్లలను చూసుకొనే ఒక సంస్థ గా కాకుండా ఒక రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ గా ఉండాలని, అలా ముందుకు అడుగులు వేయాలని తెలుపుతూ, తన వంతు ఏదైనా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.లయన్ డా. డ్ కోటేశ్వర రావు ను ఇంటర్నేషనల్ లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్, 320 ఏ గా ఎన్నికైన శుభ సందర్భములో, లయన్ డా. వై కిరణ్, సుచిర్ ఇండియా గ్రూప్ చైర్మన్ మరియు డా. రామ్ అనురాగ్ చైర్మన్ లు కలిసి ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించి, సన్మాన పత్రమును అందచేశారు. ఈ వాహనమును పిల్లల అవసరాల కొరకు అందించిన దాతలకు కృతజ్ఞతలు డా. రామ్ తెలిపారు. విద్యార్థులకు లయన్ డా. వై కిరణ్ స్కూల్ యూనిఫామ్ లను అందచేసారు.విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్, డాన్స్ మరియు ఫాన్సీ డ్రెస్ ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. పిల్లలకు హోమ్ మేడ్ చాకోలెట్స్ మరియు చిప్స్ ను పంచి పెట్టారు.చివరిగా అందరికి ప్రత్యేక భోజన కార్యక్రమమును ఏర్పాటు చేసారు.

# సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం

## తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క

## అరుణోదయ సాంస్కృతిక వేదికలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉంది : దరువు అంజన్న



**హైదరాబాద్ డిసెంబర్ 17 (వార్తాప్రభ)** : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి, ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ...సామాజిక న్యాయమే లక్ష్యంగా మరో 50 సంవత్సరాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు. ఆటపాటలతో కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్తామని ఆదివాసీలు అడవులు సహజ వనరులు దేశ సంపద ప్రజలకు దక్కకుండా బహుళ జాతి సంస్థలు కొల్లగొడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కవి గాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ... అరుణోదయ సంస్థలన్నీ ఎవరికి వారే విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నాయని ఇప్పటికైనా అరుణోదయ






సంస్థలన్నీ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఉందని, అప్పుడే శత్రువుతో బలంగా పోరాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుణోదయ సంస్కృతి సమాఖ్య ప్రజా కలలు సంస్కృతిని నిర్మించడంలో ముందంజలో ఉందని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ ముందు భాగంలో నిలిచిందని బహుజన బతుకమ్మ పేరున విమలక్క పల్లె పల్లె తిరిగి ప్రజా సంస్కృతిని బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారని, మరో ఉద్యమాన్ని నిర్మించారని తెలియజేశారు,"బతుకమ్మ అంటే కేవలం ఒక పండుగ కాదని అది ఒక ఉద్యమమని"అది దళిత బహుజన ఉద్యమం అని అరుణోదయ ఎప్పుడు అంటుందని ఆయన గుర్తు చేశారు, మనలొ మనకు తేడాలు వస్తే సర్దుకోవాలని, ఆ గండు చీమలను చూసి మనం నేర్చుకోవాలి, ఏ ఫలం కోరి రణం చేసే వాళ్ళం కాదురా, మనం గుండెజారిపోతే ప్రజలకు అండ ఎవడురా, అనే పాట సబికుల్ని ఆలోచింపజేసింది.

**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలుగా : విమలక్క, తెలంగాణ అధ్యక్షులుగా : ఏపూరి మల్సుర్, ప్రధాన కార్యదర్శిగా : రమేష్ పోతుల, ఉపాధ్యక్షులుగా : అనిత కుమారి ప్రభాకర్, సురేష్, సహాయ కార్యదర్శులుగా: రాకేష్, నూతన్ కోశాధికారిగా : భాస్కర్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న,రామన్న, పాల్, తుడుం స్వామి, కుర్తి లింగన్న, గంగారత్నం, మహమ్మద్ ఆఫీజ్ లను ఎన్నుకొన్నారు.



# గోపికా గీతం (తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

పాశురాం - 1

మార్గళి తింగళ్ మది నిరైంద నన్నాళ్
నీరాడ పోదువీర్ పొడుమినో నేరిజై
శీర్ మాళిం స్రేణిగళ్ శేయుమిరం శేయదోమల్
శీర్ వర్ధన్ పెరుమాయ్ పాల్స్రోత్రియం షర్మనం
శీర్ మయిల్లి నీలమ్మై కొఱుకుతోటి తింగళ్
తీర్ మణి మాది తెరాజగత్తు శిరిం పిరకు
తీరాదు మచ్చమేయుమ్ కటిరామమ్ కత్రిమేగం
తూ యొళి మది అంజినో అళిగళం పైకడిలో నన్నాళ్.

మాసములన్నింటిలో మార్గశిరమాసం తన స్వరూపముగా భగవంతుడు ప్రకటించారు. మార్గశిరమాసం అనగా మనం అనుసరించిన మార్గానికి శిరస్సు లేదా అతి ప్రధానమైన సమయమని భావించవచ్చు. శ్రీకృష్ణుడు అనే చెట్టుకు చల్లగా గానీ, వేడిగా గానీ ఉండని నీడగా భావించబడినట్టు, వాసుదేవ స్వరూపమైన ఈ మార్గశిరమాసం కూడా సమశీతోష్ణముగా ఉండు కాలం. మనం ఉదయమున మేల్కొనే బ్రాహ్మి ముహూర్తము సత్వగుణ సమృద్ధిగా ఉంటుంది.ఇదే కాలంలో పైరుపంటలు విరగ కాసి పండినప్పుడు ప్రకృతికి ప్రత్యేకమైన మహిమ ఉంటుంది. అతి మనోహరమైన వెన్నెలలు వెదజల్లే శుక్లపక్ష రోజున ప్రారంభించిన వ్రతం కాలాన్ని ప్రశంసించే విధంగా ఉంటుంది. భగవంతుని సమీపాన్ని కోరుకుని, ఆయనకు ఇష్టమైన పనులు చేస్తూ ఆయనను సంతోషపరచడానికి మార్గశిరమాసం అత్యంత శ్రేష్ఠమైన సమయమని గొల్లభామలకు ఆండాళ్ సూచించింది.ఆండాళ్ తన పిలుపుతో, "ప్రకృతిమండలంలో ఆనందాన్ని అనుభవించేవార్లారా!" అంటూ గొల్లభామలను మేల్కొలిపింది. ఈ పిలుపులో ఉన్న గొప్పతనమేంటంటే, పరమపదంలో నివసించుట కన్నా గోకులంలో నివసించి గోపాలునితో మమతతో కలిసి మహదానందాన్ని అనుభవించడం అంటే మహాద్భాగ్యం అని ఆండాళ్ విశ్వసించింది. ఈ భావన భక్తుల హృదయాలను ప్రభావితం చేస్తూ, ఆత్మను ముక్తి మార్గంలో నడిపించే సందేశాన్ని అందిస్తుంది.

రచయిత. – వై.ఎస్. యాదవ్,
ఛైర్మన్. జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# గల్ఫ్ బాధితురాలికి మంత్రి సుభాష్ అండ

–వీడియో సందేశం ద్వారా మంత్రికి విన్నవించిన బాధితురాలు
–క్షేమంగా ఇండియా రప్పించిన మంత్రి సుభాష్
–మంత్రి సుభాష్ కు రుణపడి ఉంటామన్న బాధితకుటుంబం



**రామచంద్రపురం డిసెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి)** అయ్యా మంత్రి గారు.. ఏజెంట్లు చెప్పిన మాయ మాటలు నమ్మి మోసపోయాను.. చిన్న ఇంట్లో పని అని చెప్పి.. నాలుగు అంతస్తుల భవనంలో వెట్టి చాకిరీ చేయిస్తూ.. చిత్ర హింసలు పెడుతున్నారు.. కడుపునిండా తిండి కూడా పెట్టట్లేదు.. గుండెలో నొప్పి.. ముక్కు చెవుల ద్వారా రక్తం పడుతుంది.. ఎలాగైనా ఆదుకొని నా కుటుంబంతో చేర్చండి అంటూ..వీడియో మెసేజ్ పెట్టిన గంటా దీప్తి అనే మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొండంత అండగా నిలిచారు. గల్ఫ్ లో పని చేస్తున్న ఆ మహిళకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించి, ఇండియాకు రప్పించి తన కుటుంబ సభ్యులకు అప్పగించి తన మానవత్వం చాటుకున్నారు మంత్రి సుభాష్.ఈ సందర్భంగా గల్ఫ్ బాధితురాలు గంటా దీప్తి, తన భర్త త్రిమూర్తులు, కుటుంబ సభ్యులతో మంగళవారం మంత్రి సుభాష్ ను రామచంద్రపురంలో మర్యాదపూర్వంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ దీప్తి కుటుంబ%శీ% ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడం, భర్తకు హృదయ సంబంధిత రోగం, కన్నబిడ్డల అనారోగ్యం కారణంగా పొట్టకూటి కోసం గత అక్టోబర్ నెలలో బెహరాన్ దేశం వెళ్ళింది అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటి పల్లి మండలం అంతర్వేది కరా గ్రామానికి చెందిన గంటా దీప్తి కుటుంబ పోషణ నిమిత్తం కేతా శ్రీనివాస్ అనే ఏజెంట్ ద్వారా పని కోసం బెహరాన్ దేశం వెళ్ళింది. అక్కడ రాజబాబు, హసీనా అనే ఏజెంట్లు ద్వారా ఒక ఇంట్లో పని నిమిత్తం గత అక్టోబర్ 24న వెళ్లగా అక్కడ బారెడు వెట్టి చాకిరీ చేయిస్తూ, తిండి పెట్టకుండా చిత్రహింసలకు గురి చేస్తున్నారని మంత్రి సుభాష్ కు సెల్ఫీ వీడియో ద్వారా తన గోడు వెల్ల బుచ్చుకున్నారు. దీప్తి వీడియో సందేశాన్ని చూసి చలించిన మంత్రి సుభాష్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ నాన్ రెసిడెన్షియల్ తెలుగు సొసైటీ, బెహరన్ లో ఉన్న శివకుమార్ వారి సహకారంతో సౌదీలోని ఇండియన్ ఎంబసీ అధికారులుతో మాట్లాడి గంటా దీప్తిను ఆ ఇంటి నుండి విడిపించి స్వగ్రామానికి క్షేమంగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఏజెంట్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఇటీవల కాలంలో ఏజెంట్ల చేతిలో మోసపోయి కత్తర్, బెహరాన్,దుబాయ్, సౌదీ దేశాలలో చాలామందిఔ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పలు ప్రసారమాధ్యమాల్లో చూస్తున్నామన్నారు. గల్ఫ్ పేరుతో బాధితులను మోసం చేసిన ఏజెంట్ల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంటా దీప్తిను బహరాన్ పంపించిన ఏజెంట్ కేతా శ్రీనివాస్ పై సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని తెలిపారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించిన మంత్రులు నారా లోకేష్,వాసంశెట్టి సుభాష్ లకు గల్ఫ్ బాధితురాలు దీప్తి,భర్త త్రిమూర్తు,కేశవపాడు మాజీ సర్పంచ్ మట్టపర్తి దుర్గాప్రసాద్,రాజేష్, ఆమె కుటుంబ సభ్యులు మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ తమ కుటుంబానికి చేసిన మేలు ఈ జన్మలో మర్చిపోలేమని తమ ఆనందాన్ని మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు.

# ఉంటేనే మేలు!మేలు!!



బద్ధకముకా ఉంటే
గమ్యాన్ని చేరలేవు
చురుకుదనం వీడితే
లక్ష్యము చేధించలేవు
ఓర్వలేనితనముంటే
మనశ్శాంతికి దూరము
ప్రతీకార గుణముంటే
చెడును పవిత్ర బంధము
సామరస్యముంటేనే
సమసిపోవు సమస్యలు
సంతోషముంటేనే
వెలిగిపోవును ముఖములు

ఏకాగ్రత ఉంటేనే
ఏదైనా సాధ్యమగును
సాహసము చేస్తేనే
విజయాలు దరి చేరును

గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,9966414580.

# ఏకగ్రీవంగా బ్రాంచ్ కెనల్ 1 నీటి సంఘం అధ్యక్షులుగా ఎంపి కయిన కర్ల



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు బ్రాంచ్ కెనాల్ 1.కీ నీటి సంఘ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కర్ల నాగేశ్వరరావు కి.పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# డీఆర్‌సీలోని ప్రతి అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

● విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన పనులను సత్వరం పూర్తిచేయాలి ● వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధి దిశగా పయనించాలి ● సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను నెం.1గా నిలపాలి ● అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యుల మార్గనిర్దేశం, ప్రజాప్రతినిధుల సహకారంతో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను నెం.1గా నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషిచేయాలని.. జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశంలో చర్చకు వచ్చిన, నిర్ణయం తీసుకున్న వివిధ అంశాల కార్యాచరణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. నవంబర్ 30న విజయవాడ, ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 34 శాఖల పరిధిలోని అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై సమీక్షించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ అంశాలను లేవనెత్తారు. ఈ అంశాలపై ఆయా శాఖలు ఏ మేరకు కార్యాచరణ రూపొందించుకున్నాయి? ప్రస్తుత పురోగతి ఏమిటి? తదితర అంశాలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖలతో పాటు మార్కెటింగ్, పర్యాటకం, ఏపీసీపీడీసీఎల్, గృహ నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు తదితర శాఖల వారీగా చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయంలో 20 శాతం మొత్తంతో లింకు రోడ్ల అభివృద్ధి, రైతుల నుంచి సేకరించిన పత్తిని జిన్నింగ్ మిల్లులకు తరలింపు ఏర్పాట్లు, రైతు బజార్ల ప్రక్షాళన, పంట నష్టాలకు సంబంధించి కౌలు రైతులకు పరిహారం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)పై రైతులకు అవగాహన, తుమ్మలపాలెం ఎత్తిపోతలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతుపనులు, అమృత్ పథకం పనులు, జల్ జీవన్ మిషన్ పనుల సమగ్ర ప్రాజెక్టు నివేదికల రూపకల్పన, చిన్ననీటి వనరుల అభివృద్ధి, పర్యాటక అభివృద్ధి తదతర అంశాలపై చర్చించారు. డీఆర్‌సీలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు తెలిపారు. విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు కృషిచేయాలని, అవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిపిఓ వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిసి చైర్మన్ గా ఉమ్మడి వెంకటస్వామి

● వైస్ చైర్మన్ గా బొబ్బూరి వెంకట్రావు





**మైలవరం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** మైలవరం డిస్ట్రిబ్యూటర్ కమిటీ (డిసి-9) చైర్మన్ గా జి.కొండూరు మండలంలోని చెవుటూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఉమ్మడి వెంకటస్వామి, వైస్ చైర్మన్ గా జి.కొండూరు మండలం గడ్డమణు గ్రామానికి చెందిన బొబ్బూరి వెంకట్రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, నూజివీడు డివిజన్ ఎన్ఎస్పి (NSP) ఈఈ గోపి నాథ్ తెలిపారు. మైలవరం ఎన్ఎస్పి (NSP) కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన డిసి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగిం దని తెలిపారు.డిసి-9పరిధిలో పరిధిలో జి.కొండూరు మండలానికి సంబంధించి సున్నంపాడు, కవులూరు, చెవుటూరు కుంటముక్కల అలాగే మైలవరం మండలం లోని పుల్లూరు-1, పుల్లూరు -2, పొందుగల వాటర్ యూజర్స్ అసోసియేషన్లు ఉన్నాయని ఈఈ గోపి నాథ్ వెల్లడించారు.డిసి చైర్మన్,వైస్ చైర్మన్ లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉమ్మడి వెంకటస్వామి, బొబ్బూరి వెంకట్రావు లకు ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాలను ఎన్నికల అధికారి అందజేశా రు. పోలింగ్ ఆఫీసర్ గా ఎన్ఎస్పి (NSP) ఏఇ దేవరకొండ హిమబిందు వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో ఎన్ఎస్పి డిఇ వి.ఎస్.ఆర్.ప్రభు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మైలవరం డిసి -9 చైర్మన్,వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం:** స్థానిక శాసనసభ్యులు వారి కార్యాలయంలో మంగళవారం ఎన్డీఏ కూటమి నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మైలవరం డిసి -9 చైర్మన్,వైస్ చైర్మన్ లు గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉమ్మడి వెంకటస్వామి, బొబ్బూరి వెంకటరావు లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో మైలవరం మండల పార్టీ ఇంచార్జ్ నాగమల్లేశ్వరరావు, జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవి కుమార్,లంక రామకృష్ణ వరప్రసాద్, ఉయ్యూరు వెంకట నరసింహారావు మైలవరం,జి.కొండూరు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నూజివీడులో ఘనంగా 42వ భారత పెన్షనర్స్ డే వేడుకలు..

● వృద్ధాప్యము అనుభవాలతో కూడిన గ్రంథం. భావితరాలకు దిక్సూచి - ఆర్డీఓ ఎం. వాణి.



**నూజివీడు, డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** వృద్ధాప్యము అనుభవాలతో కూడిన గ్రంథమని, భవిష్యత్తు తరాలు పెద్దల అనుభవసారాన్ని వినియోగించుకోవాలని ఆర్డీఓ ఎం. వాణి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42వ అఖిలభారత పెన్షనర్స్ డే దినోత్సవం వేడుకలు స్థానిక సమతా నగర్లోని సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘ భవనంలో మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆర్డీఓ వాణి పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్డీఓ వాని మాట్లాడుతూ వృద్ధాప్యం అనుభవం కూడిన గ్రంథమని, వృద్ధులను ఎవరూ భారంగా భావించకూడదన్నారు. వృద్ధుల సంక్షేమ చట్టం అమలులో ఉన్నదన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులను చూసుకోవలసిన బాధ్యత కన్నబిడ్డలపై ఉందని, వృద్ధులైన కన్న తల్లితండ్రులను భారంగా భావించి బాధపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆలా బాధపడుతున్నవారు ఎవరైనా ఉంటె తనకు స్వయంగా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటానని ఆర్డీఓ చెప్పారు. కార్యక్రమంలో నూజివీడు అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ముప్పాళ్ల పల్లవి, టౌన్ సి ఐ శ్రీనివాస్, పెన్షనర్ల అసోసియేషన్ ప్రతినిధులు బండారు సత్యనారాయణ, పి. పిచ్చయ్య, పి. మాధవరావు, వి. స్టాలిన్ ప్రభాకర్, కేజేడి రిచర్డ్ , ఏ యు యం దిలీప్ , శారదా దేవి ప్రభృతులు పాల్గొన్నారు.

# నౌక లో 1320 టన్నుల పీడీఎస్ బియ్యం: కలెక్టరు షాన్ మోహన్




**కాకినాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కాకినాడ యాంకరేజి పోర్టులోని స్టెల్లా ఎల్ నౌకలో 1320 టన్నుల పిడియస్ బియ్యం ఉన్నట్లుగా మల్టీ డిసిప్లినరీ టీమ్ తనిఖీలో నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి తెలిపారు. కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి... జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి మీడియా ప్రతినిధలతో కలిసి సమావేశం నిర్వహించి పిడియస్ బియ్యం అక్రమ ఎగుమతుల నిరోధ చర్యలపై వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 29వ తేదీన యాంకరేజి పోర్టులో ఎగుమతి కొరకు లోడు చేసిన స్టెల్లా ఎల్ నౌకలో తాను జరిపిన తనిఖీలో 640 టన్నులు రేషన్ బియ్యం గుర్తించిన నేపద్యంలో, నౌకలోని మొత్తం బియ్యాన్ని తనఖీ చేసేందుకు ఏర్పాటు చేసిన 5 శాఖల అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ టీమ్ ఏర్పాటు చేసామన్నారు. ఈ టీమ్ స్టెల్లా ఎల్ నౌకలోని మొత్తం 4 వేల టన్నుల బియ్యాన్ని 12 గంటల పాటు తనిఖీ చేసి నమూనాలు సేకరించిందని,ఈ నమూనాలా లా బ్ పరీక్షలలో నౌకలోని 3వ కంపార్టుమెంట్ లో ముందు గుర్తించిన 640 పిడియస్ బియ్యంతో పాటు మరో 680 టన్నులు పిడియస్ బియ్యం ఉన్నట్లు నిర్థారణ అయిందని తెలిపారు.ఈ బియ్యం సత్యం బాలాజీ రైస్ ఎక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ సంస్థకు చెందినదిగా గుర్తించడం జరిగిందని,ఈ బియ్యాన్ని సదరు సంస్థ ఎక్కడ నుండి,ఎవరి నుండి తెచ్చి ఎగుమతి చేస్తున్నారో విచారణ చేస్తున్నామని ఆయన తెలియజేశారు.స్టెల్లా ఎల్ నౌకలో గుర్తించిన 1320 టన్నుల పిడియస్ బియ్యాన్ని నౌక నుండి అన్ లోడ్ చేయించి యాంకరేజి పోర్టు సీజ్ చేస్తుందన్నారు. పిడియస్ బియ్యం అన్ లోడింగ్ కు 24 నుండి 48 గంటలు సమయ పడుతుందని,అన్ లోడింగ్ అనంతరం సక్రమంగా ఎగుమతి చేస్తున్న 12 వేల టన్నుల బియ్యాన్ని నౌకలో లోడింగ్ కు అనుమతిస్తామన్నారు. స్టెల్లా ఎల్ నౌకను రిలీజ్ చేసే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదను, ఎపుడు రిలీచ్ చేసేది మరల తెలియజేస్తామని ఆయన తెలిపారు. పేదల కొరకు నిర్దేశించిన బియ్యం అక్రమ తరలింపును పూర్తిగా అరికడతామని,జిల్లాలో ఏ గొడౌను, రైసుమిల్లు, ట్రేడర్ వద్దగాని,ఆటో నుండి షిప్పు వరకూ ఏక్కడ ఉన్న సీజ్ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. కాకినాడ యాంకరేజి పోర్టు నుండి గాని, డీప్ వాటర్ పోర్టు నుండి గాని ఒక్క గ్రాము పిడియస్ బియ్యం కూడా దేశం దాటి బయటికి వెళ్లకుండా నిరోధిస్తామని కలెక్టరు తెలిపారు. అలాగే నిజాయితీగా వ్యాపార కార్యకలాపాలు జరిపే ఎగుమతి దారులకు, బార్జి వర్కర్లకు ఎటువంటి సమస్య లేకుండా చూస్తామన్నారు. స్టెల్లా ఎల్ నౌక ఉదంతం వల్ల యాంకరేజి పోర్టు నుండి ఎగుమతి కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం, నష్టం కలుగలేదని, ప్రస్తుతం 11 నౌకలు ఈ పోర్టులో ఎగుమతులకు సిద్ధంగా ఉన్నాయన్నారు.అలాగే యాంకరేజి పోర్టు ఎగుమతి సామర్థ్యం పూర్తిగా వినియోగించుకున్నాకే, బియ్యం ఎగుమతులను డీప్ వాటర్ పోర్టు ద్వారా అనుమతించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గత జూన్,జూలై నుండి బియ్యం రవాణాకు సంబంధించి 13 కేసులు నమోదు చేయడం జరిగిందిన్నారు. ఇందుకు సంబంధించి మొత్తం 137 రైసు మిల్లుపై కేసులు నమోదు చేయగా,వీటిలో 89 మిల్లులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానివి,మిగిలినవి తెలంగాణా,జార?ండ్, ఛత్తీస్గఢ్ ఘడ్ రాష్ట్రాలవని తలిపారు. ఇప్పటి వరకూ 75 మిల్లులను విజిట్ చేసి వాటి రిజిష్టర్లను పరిశీలించడం జరిగిందన్నారు.

# విజయవంతంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు



**పెడన,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వారసురాలు షర్మిలరెడ్డి జన్మదిన వేడుకలు ఆంధ్ర రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయని పిసిసి బీసీ సెల్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గం ఇంచార్జి సొంటి నాగరాజు అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేవరకు షర్మిల రెడ్డి అహర్నిశలు కష్టపడి రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో అన్ని జిల్లాల్లో కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకొచ్చి కాంగ్రెస్ పార్టీ లేదు ఆంధ్ర రాష్ట్రంలో అన్న తరుణంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నేనున్నానంటూ రాజశేఖర్ రెడ్డి కలలు కన్నా రాజ్యాన్ని తీసుకొచ్చే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో పనిచేస్తూ రాహుల్ గాంధీ సోనియా గాంధీ అండతో ప్రతి జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీ మార్కులు చూపిస్తూ జగన్మోహన్ రెడ్డి అన్నను సైతం నిజాయితీగా ఎదురుచూస్తూ ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్న విధంగా తనదైన శైలిలో ముందుకెళుతున్న షర్మిల రెడ్డి దేవుడు మరింత ఆయుష్ నుంచి ఎలాంటి పుట్టిన రోజులు ఎన్నో చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ శొంఠి నాగరాజు మాట్లాడారు అదేవిధంగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో అన్ని జిల్లా హెడ్క్వార్టర్లో శర్మ రెడ్డి జన్మదిన అంగరంగ వైభవంగా జరిపినటువంటి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ అభిమానులకు అందరికీ నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు

# వ్యవసాయ రంగానికి రూ.43 వేల 42 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

● నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం పట్ల మంత్రి సుభాష్ హర్షం



**రామచంద్రపురం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** దేశానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకునేందుకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 43 వేల 42 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ పరిధిలో ఉన్న 18 నీటి సంఘాలు, 4 డిస్ట్రిబ్యూటరీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల్లో ఉమ్మడి కూటమి రైతులు ఏకగ్రీవం కావడం శుభ పరిణామం అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, పంట రైతుల నుంచి కొనుగోలు చేసిన 24 గంటల లోపే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తున్నామన్నారు.గత వైసిపి పాలనలో రైతుల సమస్యలను గాలికి వదిలేసారని మంత్రి సుభాష్ విమర్శించారు. అన్నదాతను అన్ని విధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో రూ.43 వేల 42 కోట్లు కేటాయించడం రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. రైతాంగానికి మేలు చేసే నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా,ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేసిన రైతాంగానికి,కూటమి నాయకులందరికీ, ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా 'ఆళ్ళ' ఏకగ్రీవ ఎన్నిక

బాపులపాడు లో జరిగిన కార్యక్రమములో అభినందనలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఈరోజు ఉదయం జరిగిన సాగునీటి వినియోగదారుల సంఘాల ద్వితీయ అంచె డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియలో భాగంగా బాపులపాడు మండల పరిషత్ కార్యాలయము లో ఈ రోజు ఉదయం నాగార్జున సాగర్ ఎడమ కాలువ బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ నెం.13 ఛైర్మన్ ఎన్నిక కు డి.సి పరిధి లోని సాగునీటి వినియోగదారుల సంఘాలతో ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం ఎన్నికల అధికారి బి.చిన్నోడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా రంగన్నగూడెం సంఘానికి చెందిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ను బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గా ఏకగ్రీవముగా సభ్యులు ఎన్నుకోగా ఎన్నికల ధృవపత్రాన్ని 'ఆళ్ళ' కు ఎన్నికల అధికారి బి. చిన్నోడు అందచేశారు. ఈ డి.సి లో ఈదులగూడెం సంఘానికి చెందిన గంపా చిన్నపంగిడేశ్వరరావు డి.సి ఉపాధ్యక్షుగా ఎన్నిక అయ్యారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని అభినందిస్తూ సీనియర్ టి.డి.పి నాయకులు వేములపల్లి శ్రీనువాసురావు అధ్యక్షతన సభ జరిపి నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను దుశ్శాలువ తో ఘనంగా సత్కరించి పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియచేశారు. ఈ సమావేశము లో బాపులపాడు డి.సి ఛైర్మన్ గా 4వ సారి ఏకగ్రీవముగా ఎన్నికయిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దశదిశ నిర్దేశముతో గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారి అండదండలతో సమర్థవంతముగా పనిచేసి గన్నవరం నియోజక వర్గానికి చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను అందించడమే ఏకైక ధ్యేయమని అన్నారు. బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గుండపనేని ఉమావరప్రసాద్ తదితరులు మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం విశేషముగా కృషి చేస్తున్న 'ఆళ్ళ' కు రాబోయే నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఎన్నికలలో చైర్మన్ గా సముచిత స్థానం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాపులపాడు డి.సి ఉపాధ్యక్షులు గంపా చిన్నపంగిడేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు (మల్లవల్లి), గోళ్ళ గోపి (వేలేరు), కడియాల శ్రీనివాసరావు ( బండారు గూడెం), మద్దినేని కోటేశ్వరరావు (గన్నవరం), మండల టి.డి.పి కార్యదర్శి పుట్టా సురేష్, రంగన్న గూడెం, చొప్పరిమెట్ల సర్పంచ్ లు కసుకుర్తి రంగామణి, కూరాకుల ఊర్మిళ, మండల టి.డి.పి నాయకులు అట్లూరి శ్రీనివాస్, మొవ్వా వేణుగోపాల్, చలసాని శ్రీనివాసరావు, కలపాల రాధాకృష్ణ, బాపులపాడు డి.సి పరిధి లోని నాలుగు మండలాల నుంచీ వచ్చిన సీనియర్ టి.డి.పి నాయకులు చిట్నేని శివరామకృష్ణ, అట్లూరి నాని, తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియచేశారు. ఇదే సమావేశములో కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గా ఎన్నికయిన కొమ్మారెడ్డి రాజేష్, మడిచర్ల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గా ఎన్నికయిన దేవినేని సత్యన్నారాయణకు టి.డి.పి నాయకులు, ఆయకట్టు దారులు అభినందనలు తెలియచేశారు.

# విఎల్ఎస్ఐ లో ఉద్యోగ అవకాశాలపై అవగాహనా సదస్సు




**మైలవరం,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సి.ఈ విభాగం మరియు అలుమ్ని అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో "పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు" అనే అంశం పై మంగళవారం గెస్ట్ లెక్చర్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రామినెంట్ అలుమ్ని ఈ.సి.ఈ విద్యార్థి బి.కొండా రెడ్డి సీనియర్ మెంబెర్ అఫ్ టెక్నికల్ స్టాఫ్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ AMD INDIA PVT.LTD బెంగుళూరు, ఎన్.రాజ్ గోపాల్ మెంబెర్ అఫ్ టెక్నికల్ స్టాఫ్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ AMD INDIA PVT.LTD బెంగుళూరు, పి.ఆనంద్ సీనియర్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ AMD INDIA PVT.LTD బెంగుళూరు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ పరిశ్రమలలో నైపుణ్యం ఉన్న ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీర్లకు మంచి డిమాండ్ ఉందని , విఎల్ఎస్ఐ (VLSI) లో విప్లవ నైపుణ్యం కలిగిన ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్లకు ఉత్తేజకరమైన కెరియర్ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె .అప్పారావు మాట్లడుతూ ప్రస్తుత సమాజంలో VLSI CHIP DESIGN ఉద్యోగ అవకాశాలకు ఎక్కువ డిమాండ్ ఉందని దీనికి నైపుణ్యం ఉన్న ఇంజినీర్లు అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఈ.సి.ఈ విభాగాధిపతి డా. జి. శ్రీనివాసులు, అలుమ్ని (Alumni) కో ఆర్డినేటర్ టి.అనిల్ రాజు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఎమ్.శివ శంకర్ రావు, పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు పెన్షనర్స్ డే వేడుకలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** ఈరోజు హనుమాన్ జంక్షన్ విశ్రాంత ఉద్యోగులు పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించి డి ఎస్ నకార కి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ మరీదు వెంకటస్వామి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేగిరెడ్డి సూర్యనారాయణ కార్యదర్శి ఘంటా సత్యనారాయణ ట్రెజరర్ చెక్కా సుబ్బారావు సభ్యులు పాల్గొన్నారు.

# 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు

**నూజివీడు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** నూజివీడు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభ కుమార్, ఏలూరు జిల్లా డిస్టిక్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు నూజివీడు మండలం మిట్టగుడెం అటవీ ప్రాంతము వద్ద జరిపిన దాడులలో రెడ్డిగూడెం మండలం అన్నేరావు పేట గ్రామమునకు చెందిన భూక్యా కసును వద్ద 10 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొని నాటు సారా తయారికి సిద్దముగా ఉంచిన 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు నూజివీడు మండలం మిట్టగుడెం అటవీ ప్రాంతము 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య గారు తెలిపారు. ఈ దాడులలో ఏలూరు ఎన్ఫోర్స్ మెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై.వి.యన్.యస్. ఫణి కుమార్, సబ్- ఇన్స్పెక్టర్ బి. రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మస్తానయ్య మాట్లాడుతూ నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారా తయారుచేసినా, అమ్మినా, కలిగి ఉన్న నేరమన్నారు. నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారులపై, నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వివరాలను ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య ఫోన్ నెంబర్ 9440902462 కి సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి యొక్క వివరములను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# మంచితనం, నీతి యధార్ధతలు ఉంటే అదే వెలుగుమయం - రెవ.సజ్జా బర్నబాస్ సజ్జా






**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం బైపాస్ రోడ్ సమీపాన సోమవారం గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ "దైవజనులు రెవరెండ్ డాక్టర్ బర్నబాస్ సజ్జగారి అద్భుతమైనటువంటి "క్రిస్మస్" సందేశము శ్రేష్ఠమైన గీతాలపలనలతో ప్రతిఏట వారి ఆధ్వర్యంలో ప్రేమ శాంతి విలువలతో కూడిన సమాధానాముతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రిస్మస్ వేడుకకు వేలాదిమంది ప్రజలతో ఆహ్లాదకరమైన మంచి వాతావరణం మరియు నూతనమైన వంటి ప్రార్ధనా మందిరం "విలువ" వర్షిప్ సెంటర్ నందు "సెమీ క్రిస్మస్" ఆరాధన వేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపి.ఎస్.డబ్ల్యు.సి ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు చేకూరి జగన్మోహన్ రావు తదితరులు.. తొలుత విశ్వా సుల కు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రజా సేవలో మా వంతు కర్తవ్యాన్ని నిర్వహించి ప్రజా సేవలో అందుబాటులో ఉంటామన్నారు. ముఖ్య ప్రసంగీకులు దైవ సేవకులు రెవరెండ్ బర్నబాస్ సజ్జా అంతరించిన అంధకారం అనే అంశంపై మాట్లాడుతూ వెలుగులో మంచితనం, నీతి, సత్యం ఉంటాయనీ, చీకటిలో ద్వేషభావం, కక్షలు కర్పణ్యాలు, విరుద్ధమైన భావాలు ఉంటాయని తెలుపుతూ, చీకటిలో ఉన్న వాటిని విసర్జించి వెలుగులో ప్రయాణం చేయాలని కోరారు. 53వ సంవత్సరంలో నాలో యేసు పుట్టాడు వెలుగు నాలో ప్రవేశించింది. నేను ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అనేకమందిని వెలుగులోనికి నడించాలనేదే నా కోరిక అని, వెలుగులో ఉంటే దేవుని మంచితనం తెలుస్తుందని తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను రెవ. బర్నబాస్ సజ్జా, దైవ జనురాలు జీవన్ రాణి, కుమారుడు సజ్జా ప్రవీణ్ లతో కలిసి గుడివాడ పట్టణ దైవ సేవకులు, గ్రేస్ గాస్పల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ సేవకులు ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ సేవకులు పలువురు దైవ సేవకుల మధ్య కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో బిషప్ అప్పికట్ల జాషువా, రెవరెండ్. నేలపాటి సామ్యేలు, సువార్త వెలుగు ఎడిటర్ జి. శ్యాంబాబు, రెవ. డా॥ కె.జె. విక్టర్ పాల్, పట్టణ పరిసర ప్రాంత దైవజనులు, విశ్వాసులు వేలాదిగా పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, గుడివాడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు..






**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గుడివాడ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్జీవో హెూం గుడివాడ నందు సంఘ అధ్యక్షులు భవిరి శంకర్ నాధ్ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖజానా కార్యాలయ అధికారి బి. జ్యోతీశ్వరరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ బి. మకుంద్ రాజ్, విశ్రాంత డైట్ కళాశాల ప్రిన్సిపాల్ గన్నమనేని వెంకటేశ్వరరావు మరియు ఎంవిజీ ఆంజనేయులు, సంఘ ప్రధాన కార్యదర్శి వి. మురళీకృష్ణ తదితర అతిధులు హాజరై పెన్షనర్ల హక్కుల సాధనకు కృషిచేసి సుప్రీంకోర్టు ద్వారా జడ్జిమెంట్ పొందిన డి. ఎస్. నకారా గారి చిత్రపటానికి పూలమాల వేసి నకారా గారు అందించిన సేవలను కొనియాడారు. పెన్షనర్ల సమస్యలు సాధనకు సంఘం చేపడుతున్న చర్యలు తెలియపరిచారు. ప్రభుత్వం కమ్యూనికేషన్ మినహాయింపు 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల 3 నెలలకు తగ్గించడంతో పెన్షనర్లకు ఆర్థిక భారం కొంత తగ్గిందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియపరిచారు. అలాగే పెన్షనర్ల మట్టి ఖర్చులు డిఏలు ఎప్పటికప్పుడు చెల్లించాలని పేర్కొన్నారు. ఖజానా అధికారి జ్యోతీశ్వరరావు మాట్లాడుతూ లైఫ్ సర్టిఫికెట్లు జనవరి ఫిబ్రవరి నెలలో మాత్రమే అందజేయాలనీ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. డైట్ ప్రిన్సిపాల్ గన్నమనేని వెంకటేశ్వరరావు, ఆంజనేయులు సంఘ అభివృద్ధికి పలు సూచనలు చేశారు. తరువాత కార్యక్రమంలో 28 మంది పెన్షనర్లను సత్కరించారు.

# కేంద్రప్రభుత్వం తక్షణమే ఎనిమిదోవ వేతన సంఘాన్ని నియమించాలి - కె.వెంకటప్పయ్య

- ఘనంగా 42వ అఖిల భారత పెన్షనర్ల దినోత్సవ వేడుకలు




**విజయవాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కేంద్రప్రభుత్వం తక్షణమే ఎనిమిదోవ వేతన సంఘాన్ని నియమిం చాలని కేంద్ర,రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె. వెంకటప్పయ్య డిమాండ్ చేశారు. విజయ వాడ ప్రెస్ క్లబ్ నందు 42వ అఖిల భారత పెన్షనర్ల దినోత్సవ వేడుకలు మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు.మారుతున్న ధరలకు అనుగుణంగా మరియు వేతనాలలో ఉన్న వ్యత్యాసాలను సరిచేయాలని, అలాగే కమ్యూటేషన్ పరిధిని పన్నెండు సంవత్సరాలకు తగ్గించాలని, వివిధ రాష్ట్రాలలో ఉన్న వేతనాలను కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు వ్యత్యాసాన్ని సరిచేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.అనంతరం కార్యదర్శి టి.వి. కృష్ణారావు నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరంలోని ప్రముఖ న్యూరాలజిస్ట్ ఎస్.బాలకృష్ణ డి.యన్.బి, డి.యం. పాల్గొని ప్రసంగించారు.ప్రస్తుత కాలంలో పెన్షనర్లు వారి ఆరోగ్యాన్ని ఎలా కాపాడు కోవాలో తెలియజేశారు.ముఖ్యంగా మెదడకు సంబంధించిన షార్ట్ మెమరీ లాస్ మరియు నరాలబలహీనతలు, బి.పి. ని పరీక్షించుకొనే విధానము, మతిమరపు రాకుండా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.అనంతరం పెన్షనర్ల యొక్క ప్రశ్నలకు సరియైన సూచనలు చేసి అందరి మన్ననలను అందుకున్నారు.పెన్షనర్స్ యొక్క సమస్య లన్నింటిని కేంద్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కె.హనుమంతరావు కోరారు.మరో గౌరవ అధ్యక్షులు వి.సీతారామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఏ విధమైన పెన్షను అనుకూలంగా ఉన్నదో గతంలో ఏ విధంగా ఉండేదో అలాగే వేతన సంఘాల నియామకాలు, తదుపరి వేతన సంఘాల సూచనలను కేంద్ర ప్రభుత్వం ఎలా పరిష్కరించకుం డా ఉన్నదో తెలియజేశారు.ఇప్పటికైనా గౌరవ ప్రదమైన పెన్షన్ ని కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు అందజేయాలని డిమాండ్ చేశారు.ఇంకో గౌరవ అధ్యక్షులు మొపిదేవి సీతారామయ్య మాట్లాడుతూ కోవిడ్ సమయంలో బకాయి పడ్డ 18 నెలల డి.ఎ.లను (కరువు భత్యం) తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోశాధికారి దుర్గాప్రసాద్ సమావేశంలో వందన సమర్పణ గావించినారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కలగర రెవెన్యూ సదస్సులో 21 దరఖాస్తులు - మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు. పలు సమస్యలపై 21 దరఖాస్తులు వచ్చినట్టు ఆమె చెప్పారు. చేర్పులు మార్పులు, సర్వే బౌండరీస్ 22 ఏ డిలేషన్స్ తదితరాలు పై దరఖాస్తులు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రైతులు వీఆర్వో జయరాజు పాల్గొన్నారు.

## ఆశీస్సులు అందించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు



**విస్సన్నపేట,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిల్లి మెర్సి వనజాక్షి రాజేష్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా నూజివీడు మాజీ శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు హాజరై తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ముంగా జయరాజు మేకల రవి చందా శీలం శ్రీను మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య వార్డ్ మెంబర్ పవన్ పిడి రమేష్ అబ్రహం వేమిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భూక్య రాము బ్రదర్ జాన్ బాబు లిల్లీ ఆనందవల్లి దంపతులు, జయ బాబు రత్నాకర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.


## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, హనుమాన్‌పేట, వలవలవారి వీధి, దోరు నెం.14-9/1-9 కాపురస్తురాలు ఇనకల్ సుధాకర్ గారి కుమార్తె ఇనకల్ దుర్గ అను నేను ది.13-12-2024వ తేదీన బెంగుళూరు నుండి విజయవాడకు రైలులో వచ్చి, హనుమాన్‌పేటలోని మా గృహమునకు వెళ్ళుచుండగా బ్యాగ్‌లో ఉంచిన పాస్‌పోర్టు నెం.ఎల్9548737, హైదరాబాద్‌లో ది.02-07-2014న జారీచేయబడిన ఒరిజినల్ పాస్‌పోర్టు జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9643360932


# పి.పి.పి. పద్ధతిలో అత్యాధునిక వైద్య సేవలు : ఎమ్మెల్యే రాము

- ఏరియా హాస్పిటల్ నూతన అభివృద్ధి కమిటీని అభినందించిన ఎమ్మెల్యే రాము, కూటమి నేతలు..
- ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు.. నూతన కమిటీ సభ్యులు..





**గుడివాడ,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :**ఫౌండేషన్లు, ట్రస్టుల భాగస్వామ్యంతో పిపిపి పద్ధతిలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని.. ప్రధానంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా గుండె సంబంధిత మరణాల శాతాన్ని తగ్గించేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు ఇతర కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన గుడివాడ జోన్స్ దయానంద్, మజ్జి శ్రీనివాస్, చాగంటి పాటి దేవేంద్రుడు, మరీదు కరుణ లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యమనేది చాల ముఖ్యన్నారు. రాష్ట్రంలోని పేద మధ్యతరగతి వర్గాల వారందరికీ మెరుగైన వసతులతో ఆరోగ్య భద్రత కల్పించడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. హాస్పటల్లో మార్పులు తీసుకురావాలన్న ఆలోచనతోనే కమిటీని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పి.పి.పి పద్ధతిలో విజయవంతంగా పనిచేస్తున్న అనేక హాస్పిటల్స్ తాను పరిశీలించానని... అదే ఆలోచనతో గుడివాడలో కూడా మరిన్ని వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, తమపై నమ్మకంతో ఎమ్మెల్యే రాము అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించేలా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడంలో.. భాగస్వామ్యం అవుతామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను వారి అభిమానులు శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పిన్నమనేని బాబ్జీ, గోకవరపు సునీల్, చేకూరు జగన్మోహన్రావు, జనసేన పార్టీ నాయకులు సందు పవన్, సాయన రాజేష్, పేర్ని జగన్, హాస్పటల్ సూపరింటెంట్ ఇందిరా దేవి, వైదులు సుగుణావతి, రవి చౌదరి, నర్సింగ్ స్టాఫ్, హాస్పిటల్ ఉద్యోగులు, పలువురు పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీకి చైర్మన్ గా సేవచేయటానికి అవకాశం ఇస్తారని భావిస్తున్నా

- రంగన్నగూడెంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించిన బాపులపాడు డి.సి. చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు




**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా వ్యాప్తంగా సాగునీటి సంఘాల 2వ అంచె డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లకు జరిగిన ఎన్నికలలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గా 4వ సారి సీనియర్ టి.డి.పి నేత, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎన్నికైన నేపద్యంలో ఆయకట్టు దారులకు, ప్రజాప్రతినిధులకు, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈరోజు సాయంత్రం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిపూర్తి వివరాలు తెలియచేశారు. ఈ సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వంలో వీచిన గాలిలో ఎదురొడ్డి మా సొంత గ్రామం రంగన్నగూడెం గ్రామంలో తెలుగుదేశంకు చెందిన గ్రామ సర్పంచ్, ఎం.పి.టి.సి అభ్యర్థులను గెలిపించడం జరిగిందని, గన్నవరం నియోజక వర్గంలో మొన్న జరిగిన శాసన సభా ఎన్నికలలో అప్పటి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావు తరపున ప్రధాన ఎన్నికల ఏజెంటుగా ఉండి టిడిపి అభివృద్ధికి విశేషంగా కృషి చేశానని, అట్లాగే గన్నవరం నియోజక వర్గ టిడిపి పోల్ మేనేజిమెంట్ కో-ఆర్డినేటర్ గా ఓటర్లు చేర్పులు మార్పులకు తన వంతు కృషి చేశానని వివరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీలో 2015-19లో వైస్ ఛైర్మన్ గా నేను చేసిన విశేష కృషిని, మరియు గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నేను చేసినకృషిని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అండ దండలతో, రాబోయే ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలలో ఉమ్మడి కృష్ణాజిల్లా, నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా సేవ చేయడానికి అవకాశం ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వర ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు గోళ్ళ గోపి, (వేలేరు), తమ్మిశెట్టి రాంబాబు (మల్లవల్లి), మండల టి.డి.పి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీ నారాయణ, గ్రామ టి.డి.పి అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరధ రామయ్య, రైతు ప్రముఖులు పుసులూరు పూర్ణవెంకట ప్రసాద్, కసుకుర్తి సత్యనారాయణ రావు, మందాడ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు ఎంపికైన ఏకత్వ విద్యార్థులు




**వీరుల పాడు,డిసెంబర్ 17 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాల విద్యార్థులు ఐదవ రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలోని ఓడి చెరువు మండలంలోని విజ్ఞాన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జంప్రో పోటీలలో ఏకత్వ పాఠశాల విద్యార్థుని విద్యార్థులు జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి కిలారు ధరణి శ్రీ, కొండూరు సన్నీ ఎండోరెంట్స్ విభాగంలో కాంశ్య, అంకెం పూజిత, శీలం నయన శ్రీ, ఉప్పులూరి రామ్ తేజ్ ఫ్రీ స్టైల్ విభాగంలో కాంశ్య పతకం సాధించినట్లు తెలిపారు. వీరు జనవరి నెలలో రాజస్థాన్ జంప్ రోప్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ప్రాతినిత్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులలో చదువులతో పాటుగా క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలను మున్ముందు మరిన్ని చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఉత్తమ శిక్షణనిస్తూ విజేతగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్ గోగులమూడిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ గుత్తా సురేష్, ఉపాధ్యాయులు కిలారు పూజిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


## దస్తావేజులు పోయినవి

మచిలీపట్నం టౌన్, సుకర్లబాద్, డోర్ నెం. 18/68 రు కాపురస్తుడు కుతాడి వెంకటేశ్వర్లు గారి కుమారుడు కుతాడి రమేష్ అను నేను నా పేరిట మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్ట్రీ కాబడిన భూమి తాలూకు దస్తావేజు నెం. 3658/2000 ను పరాసుపేటలోని మా ఇంటి నుండి మచిలీపట్నం రిజిస్ట్రారు వారి కార్యాలయం వద్దకు తీసుకువస్తుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజు ఎక్కడో జారీ పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావునా ఎవరికైనా దస్తావేజు దొరికిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందు మూలముగా తెలియజేయు చున్నాను.

సెల్ నెం. 9989799467

**మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. No. 27/2023**

Between :-
Canara Bank,
Bharathi Nagar-II Branch,
Vijayawada, Rep. by its
Chief Manager ... Plaintiff
And
Sali Manoj And Another
... Defendants
To
Sali Mary Theresa , W/o. Manoj,
R/o. D.No. 53-1-40, Near Christ
The King English Medium School,
VIIth Town Police Station Road,
Christu Raja Puram, Gunadala,
Vijayawada-520004. ... 2వ ప్రతివాది

పై నంబరు దావా వాది బ్యాంకు వారు మీపై దావా బాకీ రు. 1,87,705-54 ల్కు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది. 30-12-2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయుచున్నాము.

ఇట్లు
**దాను త్రివిక్రమ వ్యాస్**
వాది బ్యాంకు తరపు న్యాయవాది
గాంధీనగరం, విజయవాడ-520003.
సెల్ నెం. 9848207621
విజయవాడ
17-12-2024

**In the Court of the Principal Senior Civil Judge, Machilipatnam**
**E.P. No. 30/2022**
**In**
**O.S. No. 282/2010**

Between :-
M/s. Sri Satyanarayana Swamy Finance Company,
Rep. by its Managing Partner
Vajje Satish Babu ... DHR
And
Gadde Rama Seetamma,
W/o. Raghavaiah, D.No. 64-2-3,
Ramalayam Street Ending,
Patamatalanka, Vijayawada-10.
... JDR

పై నెంబరులో గల DHR గారు E.P. షెడ్యూలు ఆస్థిని తన పేరు మీద రెగ్యులర్ రిజిష్టర్ సేల్‌డీడ్ చేయించమని శ్రీ కోర్టువారి ఎదుట పిటీషన్‌ను దాఖలు పరచినారు. సదరు జడ్జిమెంట్ డెటార్ గారు అయిన గద్దె రామసీతమ్మ, భర్త : రాఘవయ్య, డోరు నెం. 64-2-3, రామాలయం రోడ్డు చివర, పటమటలంక, విజయవాడ వారు సదరు కోర్టు వారి నోటీసులు తీసుకొనక జాప్యం చేయుచున్నారు. కావున జడ్జిమెంట్ డెటార్ (JDR) గారి హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది. 30-12-2024 కి వాయిదా వేసినారు. సదరు JDR గారు స్వయముగా గాని, ప్లీదరు గారి ద్వారా గాని ది. 30-12-2024వ తేదీ ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల JDR గారి పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

**వాయిదా తేది : 30-12-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో ప్రకటించడమైనది)
**ఆర్.వి. రామకృష్ణ, జె. దిలీప్‌కుమార్**
అడ్వకేట్స్, విజయవాడ-2.
సెల్ నెం. 9440175910
17-12-2024

## ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ! అన్నం గిరిధర నాగ వెంకట శివ సత్య ప్రతాప్ గారు రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 11297/2022 తేది 14-11-2022 ద్వారా కృష్ణా జిల్లా, మచిలీపట్నం, రాజుపేటలో మునిసిపల్ వార్డ్ 4, ఇంటి నెం. 4/1026-9లో 88.55 చదరపు గజముల స్థలంలో ఆర్.సి.సి. మరియు ఎ.సి.సి. ఇల్లు వారికి సంక్రమించినది. కావున అన్నం గిరిధర నాగ వెంకట శివ సత్య ప్రతాప్ గారు అట్టి ఆస్థిని Repco Home Finance Ltd., Machilipatnam సంస్థలో కుదవ పెట్టి (హెూమ్ లోన్) అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకుని యున్నారు. కావున అట్టి ఆస్తిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్నచో లేక కోర్ట్ తగాదాలు ఉన్నచో అట్టి వారు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకు వచ్చి లిఖిత పూర్వకముగా అభ్యంతరములు సకాలములో తెలుపగలరు. సకాలంలో అభ్యంతరములు రానిచో అట్టి ఆస్థిని అన్నం గిరిధర నాగ వెంకట శివ సత్య ప్రతాప్ గార్కి సక్రమమైన పద్ధతిలో తనకు సంక్రమించినది అని నమ్మి Repco Home Finance Ltd., Machilipatnam వారు వారి యొక్క నియమ నిబంధనలు ప్రకారం అన్నం గిరిధర నాగ వెంకట శివ సత్య ప్రతాప్ గారి ఆస్థిని మరియు దస్తావేజును కుదువ పెట్టుకుని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలరు.

**Repco Home Finance Ltd., Machilipatnam**
వారి అనుమతితో
**పోతుల మురళీకృష్ణ**
అడ్వకేట్
డోర్ నెం. 19/465, సర్కార్ తోట,
మచిలీపట్నం.సెల్ నెం.9392912347
17-12-2024


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188